1st Year Happy Work Anniversary.

షణ్ముఖ

SHANMUKHAVELUGU

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health

Best for Readers

THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 218 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 05 జూలై 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 218 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 05 July 2025 PAGES : 8 PRICE : 3/-


## మోదీయే నాకు స్ఫూర్తి... ఐటీ దిగ్గజ సంస్థలకు బంపర్ ఆఫర్

**రూపాయికే కాగ్నిజెంట్‌కు 21 ఎకరాల భూమి కేటాయింపు**

**99 పైసలకే టీసీఎస్‌కు స్థలం.. భారీగా ఉద్యోగాల కల్పన**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 04)**

ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ రంగంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు టాటా మోటార్స్‌కు రూపాయికే భూమి కేటాయించిన స్ఫూర్తితో, ఏపీలోనూ అదే తరహా విధానాన్ని అమలు చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. విశాఖపట్నాన్ని అంతర్జాతీయ ఐటీ హబ్‌గా మార్చడమే లక్ష్యంగా, దిగ్గజ సంస్థలకు నామమాత్రపు లీజు ధరలకు భూములు కేటాయిస్తూ పెట్టుబడులను ఆకర్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఐటీ అభివృద్ధికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని లోకేశ్ అన్నారు. ఇందులో భాగంగా, ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ కాగ్నిజెంట్‌కు కేవలం ఒక్క రూపాయి లీజుపై 21.31 ఎకరాల భూమిని కేటాయించామని తెలిపారు. ఈ సంస్థ విశాఖపట్నంలో రూ. 1,582.98 కోట్ల పెట్టుబడితో క్యాంపస్ ఏర్పాటు చేసి, 8,000 ఉద్యోగాలు కల్పించనుంది. అదేవిధంగా, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్)కు కేవలం 99 పైసలకే 21.16 ఎకరాలు కేటాయించగా, ఆ సంస్థ రూ. 1,370 కోట్ల పెట్టుబడితో 12,000 ఉద్యోగాలు సృష్టించనుందని వివరించారు. ప్రపంచంలోని టాప్ 100 ఐటీ కంపెనీలకు సైతం ఈ ఆఫర్ -మిగతా 2లో

## గ్రాడ్యుయేషన్ ముగింపు కాదు.. కలల సాకారానికి ఆరంభం



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 04)**

విద్య అంటే డిగ్రీలు, బట్టీ చదువులు, 100కి 100 మార్కులు కాదని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు. జేఎన్టీయూ కాకినాడ 11వ స్నాతకోత్సవానికి గవర్నర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అమెరికాలోని బోస్టన్ గ్రూప్ చైర్మన్ కోట సుబ్రమణ్యానికి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. వర్సిటీలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 40 మంది విద్యార్థులకు ఎండోమెంట్ అవార్డు, -మిగతా 2లో

## ఇచ్చిన మాటను నిలబెట్టుకోండి

**సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మోసం చేయవద్దన్న బొత్స**

**కేసులు, బెదిరింపులకు భయపడబోమని వ్యాఖ్య**

**ప్రతిపక్షం గొంతు నొక్కాలని చూడటం సరికాదన్న బొత్స**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 04)**

ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను పూర్తిగా అమలు చేయకుండా ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని వైసీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, వాగ్దానాలను అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. -మిగతా 2లో

# వైకాపా ఎలా అధికారంలోకి వస్తుందో చూస్తాం



**మార్కాపురం సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 4)**

సగటు మనిషిని బెదిరించడం వల్లే వైకాపాకు ఈ పరిస్థితి వచ్చిందని, వైకాపా తిరిగి ఎలా అధికారంలోకి వస్తుందో చూస్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ప్రకాశం జిల్లా మార్కాపురం నియోజకవర్గం నరసింహపురంలో జలజీవన్ మిషన్‌లో భాగంగా తాగునీటి పథకానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో పవన్ కళ్యాణ్ ప్రసంగించారు. 2029లో అధికారంలోకి వస్తే మా అంతు చూస్తామని వైకాపా నేతలు అంటున్నారు. మీరు అధికారంలోకి రావాలి కదా? ఎలా అధికారంలోకి వస్తారో మేమూ చూస్తాం. వ్యక్తిగతంగా నాకు ఎవరిపై కక్ష ఉండదు. గత ప్రభుత్వం జల్ జీవన్ మిషన్‌ను పట్టించుకోలేదు. రౌడీయిజం, గూండాయిజంతో భయపెట్టి వేధించారు. మంచినీరు అందించాలన్న ధ్యాస కూడ గత పాలకులకు లేదు. ప్రకాశం జిల్లాలో తాగునీటి సమస్య పరిష్కరించడమే ప్రధాన లక్ష్యం. వెలిగొండ ప్రాజెక్టుకు రూ.4 వేల కోట్లు కావాలి. జల్ జీవన్ మిషన్ పథకాన్ని ఆపేస్తున్నామని కేంద్రం మాకు చెప్పింది. నీళ్లు ఇవ్వడం రాష్ట్రానికి సంబంధించింది. కేంద్ర మంత్రి పాటిల్‌ను కలిసి అన్ని విషయాలు వివరించా. నీటి ఎద్దడి ప్రాంతాలకు రూ.84 వేల కోట్లు అవసరమవుతాయని చెప్పాం. ప్రస్తుతం జల్ జీవన్ మిషన్ మొదటి విడత రూ.1,290 కోట్లతో శంకుస్థాపన చేసుకున్నాం. స్వాతంత్ర్యం వచ్చాక తొలిసారిగా ప్రకాశం జిల్లాలో అతిపెద్ద తాగునీటి పథకమిదే. దాదాపు 10 లక్షలకు పైచిలుకు జనాభాకు తాగునీటిని అందించబోతున్నాం. -మిగతా 2లో



## పాకిస్థాన్‌ను ప్రయోగశాలగా వాడుకుంటున్న చైనా భారత సైన్యం

**పాక్ వద్ద ఉన్న 81 శాతం**

**ఆయుధాలు చైనావేనని ఆర్మీ వెల్లడి**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 04)**

పాకిస్థాన్‌కు చైనా పూర్తిస్థాయి అండ.. భారత వ్యూహాలు లీక్!

పాకిస్థాన్‌ను చైనా తమ ఆయుధాలను పరీక్షించేందుకు ఒక ప్రయోగశాలగా మార్చుకుందని, అయితే కీలక సమయాల్లో ఆ ఆయుధాలు విఫలమవుతున్నాయని భారత సైన్యం సంచలన విషయాలు వెల్లడించింది. పాక్‌కు చెందిన 81 శాతం సైనిక సంపత్తి డ్రాగన్ దేశం సరఫరా చేసిందేనని స్పష్టం చేసింది. ఆర్మీ డిప్యూటీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ ఇటీవల జరిగిన పరిణామాలపై మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. -మిగతా 2లో

## త్వరలోనే 2.0 వెర్షన్ చూపిస్తా: అబ్బయ్య చౌదరి

**తన మంచితనాన్ని చేతకానితనం అనుకోవద్దన్న అబ్బయ్య చౌదరి**

**వైసీపీ కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్నారని మండిపాటు**

**తనను రాజకీయంగా తప్పించాలని చూస్తున్నాని ఆగ్రహం**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 04)**

దెందులూరు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత అబ్బయ్య చౌదరి కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తన మంచితనాన్ని చేతకానితనంగా భావించవద్దని, రానున్న రోజుల్లో "అబ్బయ్య చౌదరి 2.0" చూపిస్తానని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.ఏలూరు జిల్లా పెదవేగి మండలం కొండలరావుపాలెంలో "చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ" పేరుతో నిర్వహించిన వైసీపీ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశానికి వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు కూడా హాజరయ్యారు.ఈ సందర్భంగా అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ, దెందులూరు -మిగతా 2లో



## కాంగ్రెస్ తీరు ఇప్పటికైనా మారాలి



**(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జూలై 06)**

భారత్‌లో మైనార్టీలు అనుభవిస్తున్న వసతులు ప్రపంచంలో ఏ దేశ ప్రజలూ అనుభవించట్లేదని కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. గత 75 ఏళ్లుగా ముస్లిం సామాజిక వర్గానికి చెందిన ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఓ ఓటు బ్యాంకుగా చూస్తోందని విమర్శించారు. దీనివల్ల వారికి నష్టం చేకూరుతోందని.. కాంగ్రెస్‌కు మాత్రమే లబ్ధి కలుగుతోందని అన్నారు. శుక్రవారం ఆయన హజ్ యాత్రపై సమీక్ష నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. మైనార్టీల్లో చాలా మంది ఇప్పటికీ పేదవారిగానే ఉండిపోవడానికి కాంగ్రెస్ పార్టీయే కారణమని మండిపడ్డారు. దీనికి స్వస్తి పలకాల్సిన అవసరముందని, ఇప్పటికైనా కాంగ్రెస్ తీరు మార్చుకోవాలని హితవు పలికారు. మరోవైపు బిహార్ ఎన్నికలపైనా రిజిజు స్పందించారు. ఏఐఎంఐఎం రాష్ట్ర అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమాన్ ఇటీవల ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌కు లేఖ రాసిన సంగతి తెలిసిందే. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఏఐఎంఐఎంను మహాఘట్‌బంధన్‌లో చేర్చుకోవాలని ఆ లేఖ సారాంశం. దీనిపై రిజిజు మాట్లాడుతూ.. " మేం లౌకికవాదులం. కులం, మతం ఆధారంగా రాజకీయాలు చేయం. అలాంటి పార్టీలు మతపరమైనవి. భారత్‌లో అన్ని మతాల ప్రజలు సురక్షితంగా, సమాన హక్కులతో జీవిస్తున్నారు. ఆ కూటమిలో ఏఐఎంఐఎం చేరినా పెద్దగా ప్రభావం ఉండబోదు. కానీ, మతాల ఆధారంగా రాజకీయాలు చేయడం సరికాదు" అని అన్నారు.

## పుణేలో 'ఆపరేషన్ సిందూర్'ను గుర్తుచేసిన కేంద్ర హోంమంత్రి

**పహల్గామ్ దాడికి ప్రతీకారంగా పాక్ ఉగ్రశిబిరాల ధ్వంసం**

**దేశ రక్షణలో ప్రభుత్వ నిబద్ధతకు ఇదే నిదర్శనమని వ్యాఖ్య**

**పీష్వా బాజీరావ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అమిత్ షా**

**(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జూలై 06)**

దేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడటంలో కేంద్ర ప్రభుత్వం, భారత సాయుధ దళాలు ఎంత నిబద్ధతతో ఉన్నాయో చెప్పడానికి 'ఆపరేషన్ సిందూర్' ఒక గొప్ప ఉదాహరణ అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను మన సైన్యం ధ్వంసం చేసిందని ఆయన గుర్తు చేశారు. పూణెలోని నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్‌డీఏ)లో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

ఈ సందర్భంగా ఎన్‌డీఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పీష్వా బాజీరావ్ విగ్రహాన్ని అమిత్ షా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ, సైనిక నాయకత్వాన్ని తీర్చిదిద్దే ఎన్‌డీఏ ప్రాంగణంలో పీష్వా బాజీరావ్ స్మారకాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సముచితమని అభిప్రాయపడ్డారు. -మిగతా 2లో



## నిధుల బదిలీకి ఒత్తిడి చేసిందెవరు?

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 04)**

ఫార్ములా-ఈ రేస్ కేసులో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్‌ను అవినీతి నిరోధకశాఖ(అనిశా) అధికారులు గురువారం విచారించారు. సుమారు ఆరు గంటలపాటు ఆయన అనిశా కార్యాలయంలో ఉన్నారు. ఈక్రమంలో అధికారులు అర్వింద్ నుంచి పలు కీలకాంశాలపై వివరాలు రాబట్టినట్లు సమాచారం. ఫార్ములా-ఈ ఆపరేషన్స్(ఎఫ్‌ఈవో)కు నిధుల చెల్లింపు అంశంపైనే విచారణ జరిపినట్లు తెలిసింది. గత నెల 16న కేటీఆర్ నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా అర్వింద్‌కుమార్‌ను అనిశా ప్రశ్నించింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. ఎఫ్‌ఈవోకు నిధుల బదిలీ ఆర్థికాంశాలతో ముడిపడి ఉన్నప్పటికీ నిబంధనలు పాటించకపోవడం గురించి అనిశా పలు ప్రశ్నలను సంధించింది. ఎన్నికల నియమావళి అమల్లో ఉన్న సమయంలో సరైన అనుమతులు తీసుకోకుండానే ఎఫ్‌ఈవోకు నిధులు ఎందుకు బదిలీ చేశారని ప్రశ్నించగా.. అప్పట్లో పురపాలకశాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ ఆదేశాలతోనే ఇచ్చామని బదులిచ్చినట్లు సమాచారం. అలాగే ఒప్పందం నుంచి ఎఫ్‌ఈవో తప్పుకొన్నప్పటికీ నిధులు చెల్లించాల్సిన అవసరమేమొచ్చిందనే ప్రశ్నకు సైతం ఇదే రీతిలో సమాధానమిచ్చినట్లు తెలిసింది. క్యాబినెట్‌లో -మిగతా 2లో



# వైకాపా ఎలా అధికారంలోకి వస్తుందో చూస్తాం

**ఆలయం భూములు దోచుకోవాలనుకుంటే అంతే సంగతి....**

గత పాలకులు రూ.లక్షల కోట్లు అప్పులు పెడితే వాటన్నింటిని తట్టుకుని ఇవాళ ముందుకెళ్తున్నాం. వారి హయాంలో ఎలాంటి తాగునీటి పథకం చేపట్టలేదు. ఎన్నికల ముందు శిలాఫలకాలు వేసేందుకే పరిమితమయ్యారు. కూటమి ప్రభుత్వం వచ్చాక జల్‌జీవన్ మిషన్ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తున్నాం. సకాలంలో నిధులు వస్తే 18 నుంచి 20 నెలల్లో పూర్తి చేస్తాం. నేను ప్రత్యేకించి ఈ పథకాన్ని పర్యవేక్షిస్తా. లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయం భూములు దోచుకోవాలనుకుంటే అంతే సంగతి. వైకాపా హయాంలో ఎక్కడ ఖాళీ భూములు కనిపించినా వాటిని దోచేశారు. ఆక్రమణకు గురైన ఆలయాల భూములను తిరిగి వెనక్కి తీసుకునే ప్రక్రియ ప్రారంభించాం. వాటికి రక్షణ కల్పించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంది" అని పవన్ కల్యాణ్ అన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, డోలా బాలవీరాంజనేయస్వామి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మోదీయే నాకు స్ఫూర్తి... ఐటీ దిగ్గజ సంస్థలకు బంపర్ ఆఫర్

వర్తిస్తుందని, ఇది రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

**మూడు రాజధానులపై స్పష్టత**

గత ప్రభుత్వం ప్రతిపాదించిన మూడు రాజధానుల ప్రణాళికపై మంత్రి లోకేశ్ స్పష్టత ఇచ్చారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు మూడు రాజధానుల విధానానికి వ్యతిరేకమని ఆయన అన్నారు. ముఖ్యంగా విశాఖపట్నం ప్రాంతంలో వైఎస్సార్సీపీ ఒక్క సీటు కూడా గెలవకపోవడమే ఇందుకు నిదర్శనమని, ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. విశాఖను ఐటీ హబ్‌గా, గ్లోబల్ కెమికల్ తయారీ కేంద్రంగా తీర్చిదిద్దడంతో పాటు, కొత్త విమానాశ్రయం, దేశంలోనే అతిపెద్ద ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

**పొరుగు రాష్ట్రాలతో సఖ్యతకే ప్రాధాన్యం**

తెలంగాణతో నీటి వివాదాలపైనా లోకేశ్ మాట్లాడారు. తమ ప్రభుత్వం తెలంగాణ నుంచి ఏదీ దొంగిలించడానికి రాలేదని, రెండు తెలుగు రాష్ట్రాలు కలిసి అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్ష అని స్పష్టం చేశారు. నీటి వృథాను అరికట్టి, ప్రతి చుక్కను సద్వినియోగం చేసుకునేలా ప్రాజెక్టులు నిర్మించడం ముఖ్యమని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏపీకి ఎలాంటి అభ్యంతరం లేదని పునరుద్ఘాటించారు.

**'రెడ్ బుక్'.. దోషులపై కఠిన చర్యలు**

గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై తన వద్ద ఉన్న 'రెడ్ బుక్' గురించి లోకేశ్ ప్రస్తావించారు. చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులను ఇప్పటికే సస్పెండ్ చేశామని, దోషులు ఎవరైనా చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సిందేనని హెచ్చరించారు. కాకినాడ పోర్టు వంటి ఆస్తులను అక్రమంగా స్వాధీనం చేసుకోవడం, భూకబ్జాలు వంటి ఉదంతాలను ఆయన ఉదహరించారు. తమ పార్టీ ఎన్నడూ వ్యక్తిగత దూషణలకు పాల్పడలేదని, కానీ జగన్ రెడ్డి మాత్రం హింసను ప్రోత్సహించారని ఆరోపించారు. అందుకే ప్రజలు 2024 ఎన్నికల్లో తమకు 94 శాతం సీట్లు ఇచ్చి, జగన్‌కు ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా చేశారని లోకేశ్ వ్యాఖ్యానించారు.

మొదటి పేజీ తరువాయి

# గ్రాడ్యుయేషన్ ముగింపు కాదు.. కలల సాకారానికి ఆరంభం

గోల్డ్ మెడల్స్ అందజేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. "గ్రాడ్యుయేషన్ జీవితంలో ఒక మంచి చాప్టర్. ఇది ముగింపు కాదు. మీ కలల సాకారం చేసుకోవడానికి ఆరంభం. యూనివర్సిటీలు టెక్నాలజీపై ఫోకస్ పెట్టాలి. అమరావతి కేంద్రంగా క్వాంటం వ్యాలీ రాబోతోంది. అమరావతి అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి"అని గవర్నర్ పిలుపునిచ్చారు.

# ఇచ్చిన మాటను నిలబెట్టుకోండి

ఈ సందర్భంగా బొత్స మాట్లాడుతూ, తమను బెదిరింపులతో, కేసులతో భయపెట్టాలని చూసినా వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ మోసపూరిత విధానాలను ప్రజల ముందుకు బలంగా తీసుకెళతామని ఆయన అన్నారు. ఎన్నికల ముందు గొప్పగా చెప్పిన సూపర్ సిక్స్ హామీలను ఇప్పుడు అమలు చేయకపోవడం ప్రజలను వంచించడమేనని ఆరోపించారు.ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై దాడులు చేయించడం సరైన పద్ధతి కాదని బొత్స హితవు పలికారు. ఇటువంటి వైఖరిని ప్రభుత్వం మార్చుకోవాలని ఆయన సున్నితంగా హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం గొంతును నొక్కాలని చూడటం సరికాదని తెలిపారు.

# త్వరలోనే 2.0 వెర్షన్ చూపిస్తా: అబ్బయ్య చౌదరి

నియోజకవర్గంలో కూటమి నేతలు వైసీపీ కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అనవసరమైన కేసులు, కొట్లాటలతో వారిని అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. కాలమే అన్నిటికీ సమాధానం చెబుతుందని ఆయన అన్నారు.దెందులూరులో తనను రాజకీయంగా తప్పిస్తే చక్రం తిప్పవచ్చని కొందరు భ్రమల్లో ఉన్నారని, అది జరగదని స్పష్టం చేశారు. 40 ఏళ్లుగా ప్రజలకు సేవ చేస్తున్న తన కుటుంబాన్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో తాను ఏ ఒక్కరికీ బాకీ లేనని అబ్బయ్య చౌదరి స్పష్టం చేశారు.

తమ ప్రభుత్వ హయాంలో దెందులూరులో 167 జగనన్న కాలనీలు నిర్మించామని, ప్రస్తుత ప్రభుత్వానికి దమ్ముంటే 168వ కాలనీని నిర్మించి చూపించాలని సవాల్ విసిరారు. కొల్లేరులో అభివృద్ధి ఎవరు చేశారో బహిరంగ చర్చకు రావాలని ఆయన అన్నారు.

# నిధుల బదిలీకి ఒత్తిడి చేసిందెవరు?

చర్చించి నిర్ణయం తీసుకోవాల్సి ఉన్న నేపథ్యంలో కేటీఆర్ ఆదేశాలకు అభ్యంతరం చెప్పకుండా ఉండేందుకు ఏమైనా ఒత్తిడి వచ్చిందా..? హడావుడి నిర్ణయాలకు కారకులెవరు..? అని ప్రశ్నించగా సరైన సమాధానం చెప్పలేదని సమాచారం. ఈనేపథ్యంలో అవసరమైతే మరోసారి విచారణకు రావాల్సి ఉంటుందని స్పష్టం చేసిన అనిశా.. అర్వింద్‌కుమార్‌ను పంపివేసింది.

**బ్యాంకు లావాదేవీలపై..**

లండన్‌లోని ఎఫ్ఈవో సంస్థ బ్యాంకు ఖాతాకు హైదరాబాద్ నుంచి జరిగిన నగదు చెల్లింపు లావాదేవీలపై అనిశా ఆరా తీస్తోంది. హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లో ఉన్న హెచ్ఎండీఏ బ్యాంకు ఖాతా నుంచి ఈ లావాదేవీ జరిగింది. 2023 అక్టోబరులో రూ.45.71 కోట్లను యూకే అధికారిక కరెన్సీ బ్రిటిష్ పౌండ్ రూపంలో బదిలీ చేసింది. దీనికి సంబంధించి ఒప్పందం ప్రతి సమర్పించకపోవడంతో తొలుత బ్యాంకు అధికారులు నిరాకరించారు. అప్పట్లో సంబంధంలేని జీవోనే ఒప్పందంగా చూపుతూ బ్యాంకు అధికారులపై ఒత్తిళ్లకు పాల్పడినట్లు అనిశా ప్రాథమిక దర్యాప్తులో తేలింది. మరోవైపు నగదు బదిలీ సమయంలో ఆర్‌బీఐ అనుమతి తీసుకోకపోవడంతో పాటు విదేశాలకు నగదు బదిలీ సమయంలో పన్నులు మినహాయించాల్సి ఉన్నా పట్టించుకోలేదు. ఆడిటింగ్‌లో ఈ విషయం బహిర్గతం కావడంతో హెచ్ఎండీఏనే ఆదాయపన్ను శాఖకు రూ.8.06 కోట్లను చెల్లించాల్సి వచ్చింది. అలా చేయడం వెనక మతలబేమిటనే కోణంలో అనిశా దర్యాప్తు ముమ్మరం చేసింది.

# పుణేలో 'ఆపరేషన్ సిందూర్'ను గుర్తుచేసిన కేంద్ర హోంమంత్రి

"భారత స్వాతంత్ర్య సంగ్రామం ఛత్రపతి శివాజీ మహారాజ్‌తో ప్రారంభమైంది. ఆ పోరాట స్ఫూర్తిని పీష్వాలు మరో వందేళ్లపాటు ముందుకు నడిపించారు. వారు లేకపోయి ఉంటే మన దేశ ప్రాథమిక స్వరూపం నిలిచిపోయేదే కాదు" అని అమిత్ షా పేర్కొన్నారు. కేవలం 40 ఏళ్ల వయసులోనే బాజీరావ్ ఎవరూ సాధించలేని విధంగా చరిత్ర సృష్టించారని ఆయన కొనియాడారు. ఈ పర్యటనలో భాగంగా అమిత్ షా నగరంలో జైరాజ్ స్పోర్ట్స్ అండ్ కన్వెన్షన్‌ను కూడా ప్రారంభించారు.

# పాకిస్థాన్‌ను ప్రయోగశాలగా వాడుకుంటున్న చైనా భారత సైన్యం

"మనకు వాస్తవంగా ముగ్గురు శత్రువులు. అందులో పాకిస్థాన్ మొదటిది. దానికి చైనా నుంచి అన్ని విధాలా సహాయం అందుతోంది. పాక్ వద్ద ఉన్న 81 శాతం సైనిక హార్డ్‌వేర్ చైనా నుంచి వచ్చిందే. తమ సైనిక పరిజ్ఞానాన్ని పరీక్షించుకునేందుకు పాక్‌ను చైనా ఒక ల్యాబ్‌లా వాడుకుంటోంది" అని ఆయన అన్నారు.

ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పుడు, డీజీఎంఓ స్థాయి చర్చల సమయంలో భారత సైనిక వ్యూహాలకు సంబంధించిన సమాచారాన్ని బీజింగ్ ఎప్పటికప్పుడు ఇస్లామాబాద్‌కు చేరవేసిందని సింగ్ తెలిపారు. పాకిస్థాన్‌కు చైనాతో పాటు టర్కీ నుంచి కూడా మద్దతు లభిస్తోందని ఆయన పేర్కొన్నారు.

ఇటీవల 'ఆపరేషన్ సిందూర్' సమయంలో భారత క్షిపణులను అడ్డుకోవడంలో పాక్ వద్ద ఉన్న చైనా తయారీ హెచ్‌క్యూ-9, ఎల్‌వై-80 రక్షణ వ్యవస్థలు పూర్తిగా విఫలమైన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. స్టాక్‌హోం ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ గణాంకాల ప్రకారం, 2020-2024 మధ్య చైనా ఆయుధ ఎగుమతుల్లో 63 శాతం ఒక్క పాకిస్థాన్‌కే చేరాయి. ఈ పరిణామాల నేపథ్యంలో చైనా-పాక్ సైనిక బంధంపై భారత సైన్యం నిశితంగా దృష్టి సారించింది.

# జులై 9 దేశవ్యాప్త సమ్మెకు సిపిఎం మద్దతు




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 4)**

దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రభుత్వ సంస్థలు కాపాడాలని పిలుపునిస్తూ జులై 9న చేపట్టిన దేశ వ్యాప్త సమ్మెకు సిపిఎం ఒంగోలు నగర కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు ప్రకటించింది. శుక్రవారం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు జీ రమేష్ అధ్యక్షతన సుందరయ్య భవన్‌లో జరిగిన నగర కమిటీ సమావేశ నిర్ణయాలను నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు పత్రికలకు విడుదల చేశారు. బ్రిటిష్ కాలంలో పోరాడి సాధించుకున్న కార్మికచట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో తెచ్చిన 4 లేబర్ కోడ్లు రద్దు చేయాలని, కనీస వేతనం రూ 26 వేలు అమలు చేయాలని , స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని , పని గంటలు తగ్గించాలని తదితర డిమాండ్ల సాధన కోసం కార్మిక వర్గం చేస్తున్న సమ్మెకు తాము సంఘీబావం తెలుపుతున్నామన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినాన్ని 10 పెంచాలని నిర్ణయం అప్రజాస్వామికమన్నారు. కార్మిక చట్టాలను మార్చి కార్మికులను కట్టు బానిసలుగా, మార్చుతున్నారని ఆరోపించారు. యజమానులకి అనుకూలంగా లేబర్ కోట్లు తెస్తున్నట్లు ఆరోపించారు. అసంఘటితరంగ కార్మికులకు ఉన్న చట్టాలను కూడా తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. లేబర్ కోడ్స్ అమలయితే యాజమాన్యం దయాదక్షిణ్యాలపై బతకవలసి వస్తుందన్నారు. అందుకనే కార్మిక వర్గం చేస్తున్న పోరాటానికి సిపిఎం పార్టీ మద్దతిస్తున్నట్లు ప్రకటించారు. కార్మికులు అంతా ఈ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నగర నాయకులు తంబి శ్రీనివాసులు, ఎన్ వీరాస్వామి, దామ శ్రీనివాసులు, టీ మహేష్ ,బివి రావు, తదితరులు పాల్గొన్నారు.

# పైరెడ్డి పాలెం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ప్రారంభం

## కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే రాష్ట్రంలో మార్పు

## సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాలవీరాంజనేయ స్వామి

**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జులై 4)**

హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. మండలంలోని పై రెడ్డిపాలెం గ్రామంలో శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనలో అందించిన సంక్షేమం, చేసిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. కుటుంబానికి ఏ ఏ పథకాలు అందాయో చెప్పి వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఒక్క సంక్షేమ పథకం అందించలేదని విమర్శిస్తున్నారు. అలాంటి వారిని ప్రజలే నిలదీయాలని గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి శూన్యం. ఒక్క రూపాయి పని కూడా చేయలేదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, మాజీ అధ్యక్షుడు మండవ ప్రసాద్, పైరెడ్డిపాలెం మాజీ సర్పంచ కర్ణ కోటిరెడ్డి, మండల టిడిపి నాయకులు పల్లపోతు ప్రసాద్, గుమ్మల్ల వెంకట్రావు, మండవ మురళీమోహన్, మన్యం రమణయ్య, ఉన్నాం శ్రీనివాసులు, పల్లపోతు రమేష్ బాబు, అగ్రహారం సర్పంచ్ చిన్న మస్తాన్, ఎంపీటీసీ గంధం స్వప్న, నల్లూరి నాయుడు, పల్లపోతు వెంకట్రావు, టిడిపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.









# పింగళి దీప్తి - ఖండాంతర కీర్తి

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జులై 4)**

జాతీయ పతాకానికి రూపకల్పన చేసి తెలుగు వారి ఖ్యాతిని దేశవ్యాప్తంగా ఇనుమడింపజేశారు పింగళి వెంకయ్య. దేశ విదేశాల్లో రెపరెపలాడే మువ్వన్నెల జెండా తెలుగువారి ఘనతను చాటుతున్నది. తెలుగు వారికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవ, ప్రతిష్టలను తీసుకువచ్చిన పింగళి చిరస్మరణీయులు. తెలుగువారికి తరతరాలకు తరగని పేరు, ప్రఖ్యాతు లను ఆర్జించి పెట్టిన పింగళి రుణం మనం తీర్చుకోలేనిది. జాతి అస్తిత్వానికి, మనుగడకు మూలమైన త్రివర్ణ పతాకాన్ని ఆయన మనకు అందించారు. ఎన్నో ఏళ్లు శ్రమించి, అనేక దేశాల జెండాలు పరిశీలించి మన దేశ జాతీయ పతాకాన్ని ఆయన రూపొందించారు. స్వాతంత్ర సమరంలో పోరాటానికి ఆ ఆయుధాన్ని మనకు అందించారు. 1913లో బాపట్లలో జరిగిన ప్రథమాంధ్ర మహాసభలో ఆయన పాల్గొనడం విశేషం. పింగళి వెంకయ్య 62వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయి బాబు, ఏవివి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఉమా మహేశ్వరరావు, శ్రీనివాసరావు విద్యార్థులు పాల్గొన్నారు.





## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను మర్యాదపూర్వకంగా కలసిన ప్రవీణ్ కుమార్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జులై 4)

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మార్కాపురం పర్యటన సందర్భంగా హెలిప్యాడ్ వద్ద నెల్లూరు జిల్లా జనసేన నాయకులు, సినిమా ప్రొడ్యూసర్ చిట్టమూరు ప్రవీణ్ కుమార్‌రెడ్డి పవన్ కళ్యాణ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారిరువురు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# రూ.1290 కోట్లతో పశ్చిమ ప్రాంతానికి తాగు నీటి సరఫరా

**10 లక్షల మందికి తాగు నీరు అందించబోతున్నాము**

**ప్రకాశం జిల్లాలో అతి పెద్ద తాగు నీటి ప్రాజెక్టుకు అంకురార్పణ చేస్తున్నాం**

**ఎన్డీఏలో భాగస్వామ్యం రాష్ట్రానికి వరం**

**కేంద్రం సహకారంతోనే జల్ జీవన్ మిషన్ పథకానికి పునరుజ్జీవం**

**కూటమి నాయకుల మధ్య గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సఖ్యతతో రాష్ట్రానికి మేలు**

**వైసీపీ పాలనలో జల్ జీవన్ మిషన్ కు మ్యాచింగ్ గ్రాంటు కూడా ఇవ్వలేదు**

**జల్ జీవన్ మిషన్ నిధులను పైపు లైన్ల పేరుతో నిర్వీర్యం చేశారు**

**మార్కాపురం నియోజకవర్గంలో తాగు నీటి సరఫరా ప్రాజెక్టుకు శంకుస్థాపన**

**బహిరంగ సభలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్**



(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జులై 4)

'వైసీపీ ఐదేళ్ల పాలనలో తాగు నీటికి సంబంధించిన ఏ ఒక్క ప్రాజెక్ట్ కూడా చేయలేదు. ప్రతిష్టాత్మక జల్ జీవన్ మిషన్ రూ.4 వేల కోట్లను పైప్ లైన్ల పేరుతో వృథా చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ పథకాన్ని సమీక్షించి కేంద్ర ప్రభుత్వంతో పలు దఫాలు చర్చించాము. ఈ క్రమంలోనే ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతంలో తాగు నీటి అవసరాలు తీర్చేందుకు రూ.1290 కోట్ల విలువైన జల్ జీవన్ మిషన్ పనులకు శ్రీకారం చుట్టాము. 10 లక్షల మందికి పైగా ప్రజలకు తీగు నీరు అందించే అతిపెద్ద ప్రాజెక్టు ఇది' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ మంత్రి కొణిదెన పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ప్రజలకు తాగు నీరు కూడా ఇవ్వని వైసీపీ మాత్రం 2029లో మళ్లీ అధికారంలోకి వస్తాం... గొంతులు కోస్తాం... కుత్తుకలు కోస్తాం అంటూ ఇష్టానుసారం మాట్లాడుతున్నారన్నారు. అసలు వాళ్ళు మళ్లీ అధికారంలోకి వస్తే కదా..! మేం రానిస్తే కదా... అన్నారు. వైసీపీ పాలకులు నిజంగా అద్భుతంగా పాలన అందిస్తే వైసీపీ 2024 సార్వత్రిక ఎన్నికల్లో 11 సీట్లకే పరిమితమై ఉండేది కాదని చెప్పారు. అధికారం లేనప్పుడే వైసీపీ గూండాగిరి, రౌడీయిజాన్ని ఎదుర్కొని పోరాటం చేసిన వాళ్లం.. ఇప్పుడు వైసీపీ నాయకుల తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని తెలిపారు. కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు ప్రభుత్వం కాదు... తప్పులు చేసే వారిని శిక్షించే ప్రభుత్వం అన్నారు. శుక్రవారం మార్కాపురం నియోజకవర్గం నరసింహపురంలో జల్ జీవన్ మిషన్ కింద రూ.1290 కోట్లతో చేపట్టిన అమృతధార తాగు నీటి పథకానికి శంకుస్థాపన చేశారు. ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతానికి తాగు నీరు అందించే ప్రాజెక్టు ఇది. అంతకు ముందు మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి అంజలి ఘటించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రకాశం జిల్లా అంటే గుర్తుకొచ్చేది ఆంధ్ర కేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు గారు. సైమన్ కమిషన్ కు వ్యతిరేకంగా ఉద్యమంలో పాల్గొని కాల్చుకోండి అని ధైర్యంగా గుండెలు చూపించిన ధీశాలి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు. ధైర్యం లేని సమాజంలో ధైర్యాన్ని నింపారు. అలాంటి మహానుభావులు పుట్టిన నేల ఇది. ఇలాంటి నేల చాలా నిర్లక్ష్యానికి గురయిందని ఇక్కడ యువతలో ఆవేదన ఉంది. దశాబ్దాలుగా వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కాలేదని, చుక్క తాగునీరు లేక ఊళ్లకు ఊళ్లు ఖాళీ అయిపోయాయని, ఉపాధి కోసం లక్షలాది మంది వలసలు వెళ్లిపోవల్సి వస్తుందని యువత ఆవేదన చెందుతున్నారు. మీ ఆవేదన అర్థం చేసుకున్నాం కనుకే ప్రకాశం జిల్లాలో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అతి భారీ మంచినీటి ప్రాజెక్టు రూ. 1290 కోట్లతో జల్ జీవన్ పనులు ప్రారంభిస్తున్నాం. ఇది కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. పశు సంపదకు కూడా నీరు లేని పరిస్థితులు నెలకొన్నాయి. వాటికి కూడా పంచాయతీరాజ్ శాఖ ద్వారా గ్రామాల్లో నీటి తొట్టెలు నిర్మించే కార్యక్రమం చేపట్టాము.



### వైసీపీ దెబ్బకు జల్ జీవన్ మిషన్ నిలిచిపోయేది

జల్ జీవన్ మిషన్ పథకం గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి కలల ప్రాజెక్ట్. దేశంలో ప్రతి ఒక్కరి గొంతు తడపాలన్నదే ఆయన ఆకాంక్ష. ఈ పథకం కింద గత ప్రభుత్వానికి 2019- 24 మధ్య రూ. 26 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తే... కేవలం రూ. 4 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. కనీసం మ్యాచింగ్ గ్రాంట్ కూడా ఇవ్వలేదు. ఖర్చు చేసిన సొమ్ముతో ఏ ఒక్కరి దాహం తీర్చలేదు. కేవలం పైపులు వేసి చేతులు దులుపుకొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జల్ జీవన్ మిషన్ మీద పథకం మీద సమీక్షించినప్పుడు పథకం గడుపు తీరిపోతుందని, కేంద్రం కూడా పథకం అమలు తీరుపై అసంతృప్తిగా ఉందని తెలిసింది. అద్భుతమైన ఈ పథకం ఉపయోగించుకుంటే రాష్ట్రంలో తాగునీటి కొరత లేకుండా చూడవచ్చనే అభిప్రాయంతో జలజీవన్ మిషన్ పథకం గురించి కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో పలుమార్లు నేను, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్చించాం. ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసి కూడా విన్నవించాం. (తరువాయి 4లో...)




## బాలినేనికి స్వాగతం పలికిన మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గుంటక

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 4)

మార్కాపురం పట్టణంలో జనసేన రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి బాలనేని శ్రీనివాస్‌రెడ్డికి స్థానిక సెవన్ హిల్స్ హొటల్ వద్ద మార్కాపురం మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, షణ్ముఖ వెలుగు దినపత్రిక ఎడిటర్ రాధాకృష్ణ, మాజీ డిఆర్‌యుసిసి మెంబర్ ఎంఎన్ రెడ్డి లు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు బాలినేని అభిమానులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.






## ప్రజలకు కష్టం రాకుండా సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారు

**ఆర్థిక ఇబ్బందులున్నా... హామీలన్నీ అమలు చేస్తున్నాం**

**కామేపల్లిలో రూ.40 లక్షల సిమెంట్ రోడ్డు ప్రారంభం**

**రూ.43 లక్షల జల్ జీవన్ మిషన్ కు శంకుస్థాపన**

**ఇంటింటికీ టీడీపీలో మంత్రి గొట్టిపాటి రవికుమార్**



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జులై 4)

ప్రజలకు ఎటువంటి కష్టం రాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా అద్దంకి నియోజకవర్గ పరిధిలోని సంతమాగులూరు మండలం కామేపల్లి గ్రామంలో మంత్రి గొట్టిపాటి శుక్రవారం నాడు ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ (తరువాయి 4లో...)

## పవన్ కళ్యాణ్ పెద్ద మనసు

**రాజకీయాల్లో నిపుణుడు బాలినేనికి హత్తు!**

**ప్రకాశం జిల్లా రాజకీయాల్లో కొత్త వేడి**




(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జులై 4)

రాష్ట్ర రాజకీయాల బింబాన్ని మార్చేంత స్థాయిలో శుక్రవారం ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణం ఒక చారిత్రాత్మక దృశ్యానికి వేదికైంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ రూ.1290 కోట్ల విలువైన జల జీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు, రాజకీయం ఎలా చేయాలో తెలిసిన అనుభవజ్ఞుడైన బాలినేని శ్రీనివాసరెడ్డిని తన గొప్ప మనసుతో జనసేనలోకి ఆహ్వానించారు. శంకుస్థాపన, శుభారంభంతో పాటు 'సాహో' స్థాయి సన్నివేశం...! ప్రజలతో నిండిన సభా వేదిక పై పవన్ కళ్యాణ్‌కు జిల్లా నేతలు ఘన స్వాగతం పలికారు. అయితే (తరువాయి 4లో...)



## ఉలవపాడులో ఎమ్మెల్యే ఇంటూరి జన్మదిన సందర్భంగా ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్లు, జ్యూస్, బ్రెడ్ పంపిణీ చేసిన టిడిపి నాయకులు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 4)

మండల కేంద్రమైన ఉలవపాడులో శుక్రవారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు సందర్భంగా ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాసగల్లు సుబ్బారావు ఆధ్వర్యంలో ఉలవపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ఉన్న పేషెంట్స్‌కి పండ్లు, జ్యూస్, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు హాస్పటల్ డైరెక్టర్ డాక్టర్ బాపనపల్లి పవన్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు, నెల్లూరు జిల్లా పార్లమెంటరీ ముస్లిం మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎండి కరీం, ఉలవపాడు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు చిరితోటి గిరిబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్.కె ఖాదర్ భాషా, తెలుగుదేశం పార్టీ నాయకులు బాపనపల్లి సుబ్రహ్మణ్యం, రేషన్ షాప్ డీలర్ ఎస్.కె షాజహాన్ భాష, సౌపాటి వంశీ, హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్, డాక్టర్స్, సిబ్బంది పాల్గొని మన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చెట్టు నుంచి జారి పడి వ్యక్తి మృతి



(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, జులై 4)

మండలంలోని గుడిపాటిపల్లి గ్రామనికి చెందిన గోనా నాగభూషణం 53 సంవత్సరాలు చెట్టును కొట్టే క్రమంలో ప్రమాదవశాత్తు జారిపడి గాయాల అవ్వగా కనిగిరి ప్రభుత్వ హస్పటల్ నందు చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. నాగభూషణానికి భార్య, నలుగురు ఆడపిల్లల సంతానం కలిగి ఉన్నారు. ప్రమాద సమాచారాన్ని వెలిగండ్ల ఎస్ఐ కృష్ణపావనికి తెలియజేశారు.

## 3వ డివిజన్‌లో సుపరిపాలనలో తొలి అడుగు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 4)

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆదేశానుసారం ఒంగోలు నగరం 3వ డివిజన్ బలరాం కాలనీ నందు సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ ఏడాది పాలనను పురస్కరించుకుని ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం ప్రజలకు అందించిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, త్వరలో అమలుపరచబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ, ఒంగోలు నియోజకవర్గంలో శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు కరపత్రాల ద్వారా తెలియపరుస్తూ సుపరిపాలనలో-తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమం ఒంగోలు నగరం 3వ డివిజన్ బలరాం కాలనీ నందు నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ప్రజల వద్ద నుంచి ఆరా తీస్తూ , డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు వద్ద నుంచి తెలుసుకుంటూ, సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పటాన్ మహమ్మద్ ఖాన్(దుంపా), డివిజన్ అబ్జర్వర్ లు 50 వ డివిజన్ కార్పొరేటర్ అంబటి ప్రసాదరావు, డివిజన్ అబ్జర్వర్, ఒంగోలు నగర అంగన్వాడీ ప్రధాన కార్యదర్శి లక్ష్మి, డివిజన్ బూత్ ఇంచార్జిలు, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.1290 కోట్లతో పశ్చిమ ప్రాంతానికి తాగు నీటి సరఫరా




జల్ జీవన్ మిషన్ పథకానికి రాష్ట్రంలో రూ. 84 వేల కోట్లు అవసరం అవుతుందని, పథకం గడువు పెంచాలని విన్నవించాం. ఎన్డీఏ కూటమిలో భాగస్వామ్యంగా ఉన్నాం కాబట్టే... ప్రజలు ఇచ్చిన ఆశీస్సుల వల్లనే మళ్లీ పథకానికి పునరుజ్జీవం తీసుకొచ్చాం. దానిలో భాగంగానే ప్రకాశం జిల్లాలో మొదట విడత పనులకు శంకుస్థాపన చేశాం. దీనివల్ల అద్భుతమైన ఫలితాలు వస్తాయి.

**10 లక్షల మందికి దాహం తీర్చవచ్చు**

ఈ ప్రాజెక్టు దాదాపు 20 నెలల్లో పూర్తవుతుంది. ప్రాజెక్టు పూర్తయితే ఎర్రగొండపాలెం, ఒంగోలు, కనిగిరి, కొండపి, గిద్దలూరు, దర్శి, మార్కాపురం నియోజకవర్గాల పరిధిలోని 18 మండలాలు, 578కు పైగా గ్రామాల్లో తాగు నీటి సమస్యను తీర్చవచ్చు. మొదటి దశలో ఈ ప్రాజెక్టు కింద ఒక వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్, 19 సంపులు, 31 ఓవర్‌హెడ్ బాలెన్సింగ్ రిజర్వాయర్లు, 334 ఓవర్‌హెడ్ ట్యాంకులు, 5 వేల కిలోమీటర్ల పైపు లైన్ల ద్వారా సుమారు 10 లక్షల మంది జనాభాకు వచ్చే 30 సంవత్సరాలపాటు తాగు నీటి సమస్య లేకుండా చూడొచ్చు. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్ నుంచి కృష్ణా నది నీటిని రాపిడ్ శాండ్ ఫిల్టర్లతో శుద్ధి చేసి, పైప్ లైన్‌ల ద్వారా ఇంటింటికీ సురక్షిత తాగునీరు అందించవచ్చు. దీని ద్వారా పశ్చిమ ప్రకాశంలోని చాలా ప్రాంతాలకు ఫ్లోరైడ్ సమస్య లేని మంచి నీరు అందుతుంది.

**వైసీపీ శిలా ఫలకం వేసి మమ అనిపించింది**

వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసినట్లు ఎన్నికల ముందు వైసీపీ స్టంట్ చేసింది. శిలా ఫలకం వేసి మమ అనిపించింది. 2024 తరువాత లక్షల కోట్ల అప్పులు మిగిల్చి దిగిపోయింది. 2024లో 21 మంది ఎంపీలను కూటమికి గెలిపించడం రాష్ట్రానికి అది వరం అయింది. కేంద్రం నుంచి అవసరమైన పనులు, పథకాలు రావడానికి ఇది కారణం. ఇప్పుడు జల్ జీవన్ మిషన్ కూడా ప్రణాళికబద్ధంగా అమలు చేస్తున్నాం. 18 నుంచి 20 నెలల్లో సక్రమంగా పనులను పూర్తి చేస్తాం. ప్రకాశం జిల్లాలో పారిశ్రామికీకరణ జరగాలి. ఉపాధి మెండుగా ఉండాలి. వెలిగొండ ప్రాజెక్టు పూర్తయితే ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. దీనివల్ల వలసలు లేని, సమృద్ధిగా నీరు లభించే ప్రకాశం జిల్లా కల సాకారం అవుతుంది. సుస్థిరమైన 15 ఏళ్లపాటు పాలించే ప్రభుత్వం వల్లనే ఇది సాధ్యమవుతుంది. నేను అందుకే ప్రతిసారి ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలను 15 ఏళ్లపాటు కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించమని కోరుతాను. వైసీపీ ప్రభుత్వం మీద పోరాటాలు చేసిన వాళ్లం. కడుపు కాలినవాడికి, కష్టపడి పని చేద్దాము అనుకున్నవాడికి కోపం తెప్పించకూడదు. అలా మేమూ రాష్ట్రం కోసం పని చేసుకుంటూ వెళ్తున్నాం. ప్రభుత్వంలో తప్పులు ఉంటే చెప్పాల్సిన విధంగా చెప్పండి. వాటిని సరిదిద్దుకుంటాం. లోపాలు జరిగితే మా దృష్టికి తీసుకురండి. వాటిని సరిదిద్దుతాం. అంతేకానీ ఇష్టానుసారం – రంపాలు తెస్తాం.. కుత్తుకలు కోస్తాము అంటే సహించేది లేదు. నేనూ సినిమావాడినే... సినిమాలో డైలాగులు కేవలం ప్రేక్షకుల వినోదం కోసం మాత్రమే బాగుంటాయి. వాటిని సమాజంలో సగటు మనిషిని భయభ్రాంతులకు గురి చేసేలా ఉపయోగిస్తే మాత్రం చర్యలు తప్పవు.

**కూటమి ప్రభుత్వం అంటే పిడికిలికి ఉన్న శక్తి**

ఇంట్లో తల్లిదండ్రులు తిట్టుకొని నిద్రలేస్తే ... పిల్లలు కొట్టుకొని నిద్రలేస్తారు అంటారు. కూటమిలోని మూడు పార్టీల నాయకులు నిరంతరం సమన్వయంగా పని చేయాల్సిన అవసరం ఉంది. వైసీపీ మన మధ్య ఎల్లప్పుడు ఏదో ఒక ఘర్షణ నింపాలని చూస్తోంది. చిన్న విషయాలను పెద్దవి చేసి చూడకండి. పంచాయతీ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిరంతరం ఒకరిని ఒకరు గౌరవించుకోవాలి. ఒకరి అభిప్రాయాలకు ఒకరు విలువ ఇవ్వాలి. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నాకు ప్రభుత్వ స్థాపనకు ఎవరూ ఎలా కష్టపడ్డారో, ఇప్పుడు ఎలా కష్టపడుతున్నారో... కూటమి ఐక్యత కోసం ఎలా పాటుపడుతున్నారో తెలుసు. ఆ విషయంలో మాకు స్పష్టత ఉంది. కూటమిలో మూడు పార్టీల్లో ఎవరూ ఎక్కువ కాదు... ఎవరూ తక్కువ కాదు. 2024కు ముందు చంద్రబాబు నాయుడు జైల్లో ఉన్న సమయంలో తెలుగుదేశం పార్టీకి నైతికంగా అండగా నిలబడ్డాం. ఆ పార్టీ బలం గొప్పదని చెప్పగలిగాం. ప్రతికూల పరిస్థితుల్లో కూడా వారికి అండగా నిలిచాం. మేము ఎప్పుడూ ఏ పార్టీని తగ్గించలేదు. జల్ జీవన్ మిషన్‌కు ఇంతటి నిధులు వస్తున్నాయంటే బీజేపీ కారణం. రాష్ట్ర ఆర్థిక నిర్వహణను ఇంత సమర్థంగా నిర్వహించడం అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే సాధ్యం. ప్రజల గురించి పోరాటం చేయడం నాకు తెలిసిన పని. ఇలా అంతా కలిస్తేనే పిడికిలి అవుతుంది. ఆ పిడికిలికి ఉన్న శక్తి అపారం. కూటమిలోని నాయకుల మధ్య చిన్న చిన్న ఇబ్బందులు ఉంటే మాట్లాడుకొని ముందుకు వెళ్లాలి. ప్రజలందరికీ దాహం తీర్చే అవకాశం ఇచ్చిన కేంద్ర ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర దేవాదయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ప్రకాశం జిల్లాకి చెందిన శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి, బి ఎన్ విజయ్ కుమార్, దామచర్ల జనార్ధనరావు, ముత్తుమల అశోక్‌రెడ్డి, డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, మాల వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్, ఏపీ అగ్రి మిషన్ ఛైర్మన్ మారెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి, జనసేన రాష్ట్ర నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి, జనసేన పార్టీ జిల్లా ఇంఛార్జ్ షేక్ రియాజ్, మార్కాపురం జనసేన ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణతేజ, జిల్లా ఉన్నతాధికారులు, మార్కాపురం ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులు, సర్పంచులు, మార్కాపురం నియోజకవర్గంలోని అన్ని మండలాల టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలకు కష్టం రాకుండా సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారు

కార్యక్రమాలు, మేనిఫేస్టో హామీలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కామేపల్లి గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన అంతర్గత సిమెంట్ రోడ్డును మంత్రి ప్రారంభించారు. అదే గ్రామంలో రూ.43 లక్షలతో నిర్మించనున్న ఇంటింటికీ మంచి నీటి పథకానికి మంత్రి గొట్టిపాటి రవి కుమార్ శంకుస్థాపన చేశారు. అనంతరం సీఎస్ఆర్ నిధులతో సమకూర్చిన మూడు చక్రాల స్కూటీలను ఏడుగురు దివ్యాంగులకు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో చివరగా గ్రీవెన్స్ నిర్వహించిన మంత్రి గొట్టిపాటి స్థానికుల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజల నుంచి అర్జీల రూపంలో వచ్చిన వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే దానిపై అధికారులు కూడా పూర్తి బాధ్యత తీసుకోవాలని ఆయన సూచించారు.









**గత ప్రభుత్వ కక్ష సాధింపు ధోరణితో..**

గత వైసీపీ ప్రభుత్వ కక్ష సాధింపు ధోరణితో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా దిగజారి పోయిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. పెట్టుబడిదారులను బెదిరించి భయాందోళనలకు గురి చేయడంతో వారంతా రాష్ట్రం వదిలి వెళ్లిపోయారు., అభివృద్ధి ఊసే లేకుండా... అన్ని రంగాల్లోనూ అవినీతికి తెరలేపిన వైసీపీ నేతలు రాష్ట్ర సంపదను దోచుకున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరలా గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని మంత్రి గొట్టిపాటి వివరించారు. ఈ నేపథ్యంలోనే ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదురవుతున్నా ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలన్నీ అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. డిఎస్సీ నిర్వహించామని, తల్లికి వందనం, ఉచిత గ్యాస్, పింఛన్ల పెంపును ఇప్పటికే అమలు చేసామని చెప్పారు. ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్ ప్రయాణాన్ని కూడా అమలు చేయనున్నామని మంత్రి గొట్టిపాటి ప్రకటించారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలతో పాటు అధికారులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ పెద్ద మనసు రాజకీయాల్లో నిపుణుడు బాలినేనికి హత్తు!



సభలో అందరి దృష్టిని ఆకర్షించిన దృశ్యం వైసీపీని వీడి జనసేన తీర్థం పుచ్చుకున్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి హాజరు కావడం. వేదికపైకి వచ్చిన ఆయనను పవన్ హత్తుకోవడమే కాక, సన్నిహితంగా మాట్లాడిన తీరు జనసేన రాజకీయ సంస్కృతికి నిదర్శనంగా నిలిచింది.

**"అతడి అండ నన్ను ఎప్పుడూ నెత్తిన పెట్టింది" పవన్**

సభ ముగింపు ప్రసంగంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ బాలినేనితో నాకు ఎలాంటి వ్యక్తిగత విభేదాలు లేవు. గత ప్రభుత్వంలోనూ ఆయన నాకు మద్దతుగా నిలిచారు. సమస్యల పై అవగాహన ఉన్నవాడు. రాజకీయం అంటే పగలూ, కక్షలూ కాదు, సమన్వయం, సేవాభావం కావాలి. అలాంటి నాయకులే అవసరం అని కొనియాడారు.

**"పార్టీకి కొత్త బలం – కలిసికట్టుగా సాగుదాం"**

పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ పార్టీలోకి కొత్త వ్యక్తులు రాగానే కొంత విరోధం ఉండొచ్చు కానీ మన లక్ష్యం ఒకటే అయితే మన ప్రయాణం కూడా ఒకటే అవుతుంది. పార్టీలో సొంత భావజాలం ఉన్నప్పటికీ, మన లక్ష్యం జనహితం. అందుకే బాలినేనిని మన కుటుంబంలోకి ఆహ్వానించాం అన్నారు.

**బాలినేనితో పవన్ పరోక్షంగా రాజకీయ సంకేతాలు పంపారా?**

ఈ కార్యక్రమం కేవలం అభివృద్ధి కార్యక్రమానికి మాత్రమే పరిమితం కాలేదు. ఇది రాష్ట్ర స్థాయిలో రాజకీయ అర్థాలను, భవిష్య దిశను సూచించే కీలక సంఘటనగా మారింది. బాలినేనిని తన పక్కకు తీసుకోవడం ద్వారా పవన్, పార్టీకి ఒక కొత్త పొలిటికల్ డైనమిక్స్‌ను జోడించారన్నది అన్వయార్థం. గతంలో వైసీపీలో ఉన్నప్పటికీ, ఇప్పుడు తన దారిని మార్చుకుని జనసేన సిద్ధాంతాలను మెచ్చుకొని చేరడం.... పార్టీలో స్వాగతించదగిన పరిణామం.

**ప్రకాశం జిల్లాలో రాజకీయ రేఖలు మారుతాయా?**

ఈ హఠాత్ పరిణామం ప్రకాశం జిల్లా రాజకీయాలలో కొత్త చర్చలకు, ముద్రలు మారే రాజకీయ దిశలకు బాటలు వేస్తుందన్నది నిస్సందేహం. బాలినేనిలాంటి అనుభవజ్ఞుడు జనసేనలోకి రావడం పార్టీకి చైతన్యాన్ని, స్థిరతను కలిగించవచ్చని అనేక నాయకులు అభిప్రాయపడుతున్నారు. చివరిగా పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసేన ఆవేశంగా కాదు, ఆలోచనతో నడుస్తున్నదని ఈ సంఘటన మరోసారి రుజువైంది. అనుభవాన్ని గౌరవించి, అభిమానం చాటిన పవన్ చర్య "రాజకీయాలు ఎలా చేయాలో" ఆయనకూ తెలుసని మరోసారి దేశం ముందే నిరూపించింది...! ఈ సమయంలోనే వైసీపీ ప్రభుత్వంలో ఒంగోలు నగరంలో 30 వేల మందికి ఇళ్లపట్టాలు పంపిణీ చేసే బృహత్తర కార్యక్రమంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కనీసం స్టేజి పైన బాలినేని పేరు కూడ తలవకపోవడం, ఏమీ ఆశించకుండా జనసేన పార్టీలో చేరిన క్రమంలో ఆ పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బహిరంగ సభలో బాలినేని కోసం రెండు నిమిషాలు కేటాయించి తన వ్యక్తిత్వాన్ని ప్రజలకు తెలియజేయడం పై సర్వత్రా జగన్, పవన్‌ల మధ్య రాజకీయ మాటల తేడాలను స్పష్టం చేసిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు....!

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ సీఎం కొణిజేటి రోశయ్య జన్మదిన వేడుకలు

## బాపట్ల జిల్లాకు కొణిజేటి రోశయ్య పేరు పెట్టాలి
### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా








(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 4)

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 93వ జన్మదిన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిసి ప్రెసిడెంట్ షేక్ సైదా పాల్గొన్నారు. డిసిసి ప్రెసిడెంట్ షేక్ సైదా మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య 16 సార్లు కాంగ్రెస్ పార్టీ నుండి ఆర్థిక శాఖ మంత్రిగా బడ్జెట్ ప్రవేశపెట్టిన మహనీయుడని షేక్ సైదా అన్నారు. ఆయన రాజకీయ జీవితం అంతా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఆయన అలుపెరగని కృషి చేశారని గుర్తు చేశారు.కోనసీమకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు,నెల్లూరుకు శ్రీ పొట్టి శ్రీరాములు పేరు,కడపకు వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరు,కృష్ణాజిల్లాకు ఎన్టీఆర్ పేరు,ఎలా నామకరణం చేశారో,వేమూరులో జన్మించిన మహనీయుడు కొణిజేటి రోశయ్య పేరు బాపట్ల జిల్లాకు నామకరణం చేయాలని షేక్ సైదా డిమాండ్ చేశారు.ఒంగోలు బాబుజీ కాంప్లెక్స్ దగ్గర ఏర్పాటు చేసిన కొనిజేటి రోశయ్య విగ్రహం దగ్గర ఉన్న వాటర్ ఫౌంటెన్,లైటింగ్ ను తొలగించడం దుర్మార్గమన్నారు. వెంటనే విగ్రహం వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ తరపున కొణిజేటి రోశయ్య అభిమాన సంఘంతో కలిసి,కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ఉద్యమం చేపడుతామని షేక్ సైదా అన్నారు. కొనిజేటి రోశయ్య జన్మదినం,వర్ధంతులను తెలంగాణ ప్రభుత్వం ఏ విధంగా నిర్వహిస్తుందో అదే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా రాష్ట్రవ్యాప్తంగా కొణిజేటి రోశయ్య గారి జయంతి వర్ధంతులను నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.కొణిజేటి రోశయ్య విగ్రహం వద్ద ఉన్న వాటర్ ఫౌంటెన్ లైటింగ్ ను తొలగించిన కారణంగా పొట్టి శ్రీరాములు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నాగాంజనేయులు కొణిజేటి రోశయ్య గారి విగ్రహం వద్ద చేస్తున్న మౌన దీక్షకు డిసిసి అధ్యక్షులు షేక్ సైదా కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి సంఘీభావం తెలిపి కొంతసేపు ఆయనతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రతినిత్యం అండగా ఉంటుందని ఆయనకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో అసంఘటిత కార్మికుల రాష్ట్ర అధ్యక్షుడు, దర్శి ఇంచార్జి, కైపు వెంకట కృష్ణారెడ్డి , డిసిసి వైస్ ప్రెసిడెంట్ గోరంట్ల కోటేశ్వరరావు ,సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు,అసంఘటిత కార్మికుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,తెలగతోటి సుధీర్ వర్మ ,డిసిసి జనరల్ సెక్రటరీ ఇరిగినేని వెంకట నరసయ్య గారు,మాజీ జిల్లా అధికార ప్రతినిధి బొడ్డు సతీష్ ,మైనారిటీ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్. మహబూబ్ వలి ,బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఈమని కోటేశ్వరరావు , కాంగ్రెస్ పార్టీ నాయకులు వత్సవాయి.శ్రీనివాసరాజు ,కందుల.కృష్ణ బాబు పాల్గొన్నారు.

# టవర్ లైన్ వర్క్ పేరుతో బిల్లుల రీడింగ్ తీయడం వాయిదా ఏమిటి?

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 4)



గత నాలుగు రోజులుగా టవర్ లైన్ వర్క్ పేరుతో విద్యుత్ బిల్లుల రీడింగ్ ను వాయిదా వేస్తూ వస్తున్నారు. ఇలా వేయడం వలన గత నెల విద్యుత్ వినియోగానికి ఈ నెలలో వాడుకున్న విద్యుత్ యూనిట్లు తోడు అవుతుంది. తద్వారా స్లాబ్ రేటు మారిపోతుంది. వినియోగదారుల మీద విద్యుత్ డిపార్ట్మెంట్ కు ఎందుకింత కక్ష..ఒకవైపున పాలకులు విద్యుత్ వినియోగానికి అదనపు సర్ చార్జీల పేరుతో పాలకులు వినియోగదారుల మీద పెద్ద ఎత్తున బారాలు మోపుతున్నారు. ఇప్పుడు విద్యుత్ డిపార్ట్మెంట్ వారు కూడా తోడయ్యారా జనాన్ని బాదటానికి అని సిపిఎం జిల్లా నాయకుల పీవీ శేషయ్య ప్రశ్నించారు.అవసమమైతే టవర్ లైన్ వర్క్ ను వాయిదా వేసి, తక్షణమే సిబ్బందిని రంగంలోకి దించి విద్యుత్ వినియోగంకు చెందిన రీడింగ్ కార్యక్రమం చేపట్టాలని డిమాండ్ చేశారు.

# ఉలవపాడు జీవీఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 4)

మండల కేంద్రమైన ఉలవపాడు జివిఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జివిఎల్ సుధారాణి అధ్యక్షతన హిస్టరీ విభాగం ఇంచార్జ్ సి హెచ్ వెంకటేశ్వర్లు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జాతీయ స్వాతంత్ర ఉద్యమంలో సీతారామరాజు మన్యం ఉద్యమాన్ని నిర్వహించినారని, గిరిజనుల హక్కులు, స్వేచ్ఛ కోసం, పోరాడిన మన్యం వీరుడని కొనియాడెను. చరిత్ర ఉపన్యాసకులు రామరాజు జీవితం, అతను ఉద్యమానికి ప్రేరణ, మిరపకాయ టపా, రేకపల్లి, రంప ఉద్యమాలు, అతను ఏవిధంగా మరణించారు. జీవిత ఘట్టాలను వివరించెను ఆంగ్ల ఉపన్యాసకులు, రామరాజు గురించి మాట్లాడుతూ ఇంగ్లీష్ వారు మన దేశ సంపదను, గిరిజనుల అణచి, కొనసాగిన దానిని వ్యతిరేకించిన, రామరాజు గురించి మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది రామరాజు గురించి ఉపన్యసించారు.

# డీప్ బోరు నిర్మాణ పనులు ప్రారంభించిన సర్పంచ్ కదిరి భాస్కర్





(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, జులై 4)

మద్రిపూడి ఎస్సీ కాలనీలో నీటి సమస్య తీవ్ర రూపం దాల్చడంతో గ్రామపంచాయతీ నిధుల నుండి రెండు లక్షల రూపాయల ఖర్చు చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి గ్రామ పంచాయితీ అధికారులను ఆదేశించడంతో సర్పంచ్ కదిరి భాస్కర్ డీప్ బోరు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసి శుక్రవారం భాస్కర్ చేతుల మీదగా ఆయన ప్రారంభించారు.

మద్రిపూడి ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ దగ్గర ఉన్న పాత డిబోరు శిథిలావస్థకు చేరడంతో ఇటీవల కాలంలో మంత్రి స్వామి మద్రిపూడికి వచ్చిన సందర్భంలో ఎస్సీ కాలనీకి చెందిన గ్రామ పెద్దలు, మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గురజాల పోలయ్య మంత్రి దృష్టికి తీసుకువెళ్ళారు. వెంటనే స్పందించి గ్రామపంచాయతీ అధికారులను పనులు చేయాలని ఆదేశించారు. ఎన్ఏపి, ఆర్డబ్ల్యూఎస్ అధికారుల ద్వారా ఎస్టిమేషన్ ప్రతిపాదన తయారు చేయించి పనులు వేగవంతంగా పూర్తి చేయించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ నాయకులు కొండ్రు జాన్, గ్రామ పెద్దలు గురిజాల కాటయ్య, గురిజాల బాబురావు, గురిజాల జార్జి, గ్రామపంచాయతీ సిబ్బంది గురిజాల పెద్దయ్య, గండి పౌలు, గండి నోవాహు, మన్నేపల్లి నరసయ్య, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# వంగవీటి మోహన రంగా విగ్రహానికి ఘన నివాళి

## ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 4)

ప్రకాశం జిల్లా కాపు సంఘం అధ్యక్షుడు కొక్కిరాల సంజీవకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం స్వర్గీయ వంగవీటి మోహన రంగా 78వ జయంతి సందర్భంగా రామ్ నగర్ 1వలైన్ ఒంగోలు నందు ఉన్న రంగా విగ్రహానికి ముందుగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, మాజీ ఎఎంసి ఛైర్మన్ అయినా బత్తిన ఘనశ్యామ్, డాక్టర్ నారపుశెట్టి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు నరహరి సాంబయ్య, ప్రధాన కార్యదర్శి తంజావూరి శ్రీనివాసమూర్తి ,కార్పొరేటర్ పసుపులేటి శ్రీనివాసరావు, సంఘం కమిటీ సభ్యులు, కాపు నాయకులు, కాపు మహిళలు, కాపు యువత విగ్రహానికి పూల మాలలు వేసి బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజా సమస్యల పోరాటానికై తన ప్రాణాలను సైతం అర్పించిన మహనీయుడుని స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించడమైందన్నారు. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్, హాట్, పేద వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. అనతరం వారు మాట్లాడుతూ రంగా గారి ఆశయాలను కొనసాగించాలని, మచిలీపట్నం జిల్లాకు వంగవీటి మోహన రంగా పేరు పెట్టాలని, కాపులను బీసీ జాబితాలో చేర్చాలని,కూటమి ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకొని గత ప్రభుత్వాలు చేసిన విధానం కాకుండా చట్టబద్ధంగా రాజ్యాంగబద్ధంగా కాపులకు మహారాష్ట్రలో మరాఠీలకు12% బీసీ రిజర్వేషన్లు అమలు చేసిన విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాపులకు 12శాతం అమలు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు, రంగా అభిమానులు ట్రెజరర్ నంద్యాల శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉమ్మడిశెట్టి శ్రీనివాసరావు, అయినాబత్తిన గోపి కృష్ణ, మహిళా నాయకురాలు నక్కా ప్రమీల, పొత్తూరి రాజసులోచన, చింతలపల్లి నారాయణ, మేకల నారాయణ, పెంట్యాల శ్రీనివాసరావు, తోటి రామారావు, మిరియాల వెంకటేశ్వర్లు, సూర్నేని పోలేరయ్య, కూట శ్రీనివాసరావు, శెట్టి సుబ్రహ్మణ్యం, మారిశెట్టి చంద్రశేఖర్, బూదే రామరాజు కుమార్, వల్లంశెట్టి హనుమంతరావు, అడుసుమల్లి బ్రహ్మయ్య,వాసాని అంకబాబు, అద్దేపల్లి మోహన్, దండే భాస్కర్, లింగిశెట్టి సుబ్బారావు, లింగిశెట్టి బ్రహ్మ నాయుడు, టంగా సంజీవరావు,గోదాసు వెంకటేశ్వర్లు, మందపల్లి శ్రీనివాసులు, గుమ్మడి నర్సయ్య, ఎం కోటేశ్వరరావు, చెల్లింగి గణేష్ (టైలర్), తదితరులు పాల్గొన్నారు.







# చాకిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

## డిప్యూటీ డైరెక్టర్ ఎం శ్రీనివాసులరెడ్డి





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 4)

ఉలవపాడు మండలం చాకిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శుక్రవారం డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ పామితి వెల్ఫేర్ నుండి డిప్యూటీ డైరెక్టర్ ఎం శ్రీనివాసులరెడ్డి ఆసుపత్రుల సేవలు, రికార్డులు ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఆరోగ్య కేంద్రంను సందర్శించి వార్డులు, ల్యాబ్, ఓపి, ఫార్మసీ రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ఏఎస్ఓ ఆర్ రమేష్, పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ పి ప్రసూత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# 15వ డివిజన్‌లో సుపరిపాలనలో తొలి అడుగు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 4)

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ఆదేశాల మేరకు సుపరి పరిపాలనలో తొలి అడుగు భాగంగా ఈ శుక్రవారం ఇంటింటికి వెళ్లి ఏడాదిలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు వస్తున్నాయి అని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 15 డివిజన్ ప్రెసిడెంట్ గడ్డం ఆదినారాయణ,166 బూత్ కో కన్వీనర్ శ్రీను, కేసెస్ గోపి, ఐటీడీపీ సభ్యులు షేక్ సిద్ధిక్, బబ్లు, తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసిన అధికారులకు అభినందనలు

## జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 4)

ప్రకాశం జిల్లా మార్కాపురం ప్రాంతంలో జల్ జీవన్ మిషన్ ద్వారా రూ.1290 కోట్లతో చేపట్టనున్న తాగునీటి పథకం శంకుస్థాపన మహెూత్సవంలో పాల్గొనడానికి శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్కాపురం విచ్చేసిన సందర్భంగా మార్కాపురం - తర్లుపాడు రోడ్డులో ఏర్పాటు చేసిన హెలి పాడ్ వద్ద ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ పూల మొక్కను అందజేసి సాదరంగా స్వాగతం పలికారు. త్రాగునీటి పథకం శంకుస్థాపన, అనంతర ప్రసంగం పూర్తయ్యిన తర్వాత ఉప ముఖ్యమంత్రి తిరిగి బయలుదేరారు. ఉప ముఖ్యమంత్రి పర్యటన ఖరారైన దగ్గర నుండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం భద్రతా ఏర్పాట్లు చేసి, పర్యటన ప్రశాంతంగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకుని బందోబస్తు నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులతో డీ-బ్రీఫింగ్ సమావేశాన్ని మార్కాపురం డిఎస్పీ ఆఫీస్ వద్ద నిర్వహించారు. బందోబస్తు ఏర్పాట్లను విజయవంతంగా పూర్తి చేసినందుకు సభా వేదిక వద్ద విధులు నిర్వహించిన సిబ్బందిని, ట్రాఫిక్ నియంత్రణలో ఉన్న అధికారులను, మహిళా పోలీసులు, హెూంగార్డులు, కమ్యూనికేషన్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ తదితర విభాగాల అధికారులను జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు. ఒక పటిష్టమైన ప్రణాళికను రూపొందించుకొని, దానిని క్రమబద్ధంగా అమలు చేస్తే ఎంతటి క్లిష్టమైన కార్యక్రమమైనా విజయవంతంగా పూర్తి చేయవచ్చు. ఇందులో ప్రతి ఒక్కరి పాత్ర ముఖ్యమైనదని, ప్రతి స్థాయిలో ఉన్న సిబ్బంది సమర్ధవంతంగా పనిచేయడం వల్లే ఈ పర్యటనను సజావుగా, ప్రశాంతంగా పూర్తిచేయగలిగాం అని తెలిపారు. పోలీసు శాఖతో పాటు ఇతర శాఖల సమన్వయంతో గౌరవ ఉప ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా ముగిసిందని, అందుకు సహకరించిన అన్ని శాఖల అధికారులకు మరియు సిబ్బందికి జిల్లా ఎస్పీ గారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) నాగేశ్వర రావు, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు,దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఏ ఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## చెల్లింగి గణేష్ (టైలర్)కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఒంగోలు ఎంపీ మాగుంట





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 4)

చెల్లింగి గణేష్ (టైలర్)కి ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, పలువురు కాపు సంఘ నాయకులు మాట్లాడుతూ టైలరింగ్ లో మంచి ప్రావిన్యం ఉన్న వ్యక్తి అని కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి ఆయనకు తినిపించారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జులై 4)

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మాచర్ల ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేశారు. దీనిలో భాగంగా శుక్రవారం నాడు ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మాచర్ల డిపో నందు ఆర్టీసీ ఉద్యోగులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి ఎర్రజెండాలు పట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం పలనాడు జిల్లా చైన్ సెక్రటరీ పీవీ శివయ్య మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని 12వ పి ఆర్సి కమిటీ. నీ వెంటనే ఏర్పాటు చేయాలని ఉద్యోగులకు రావలసిన 11వ పిఆర్సి మరియు డిఏ బకాయిలను వెంటనే ఇప్పించాలని పెండింగ్లో ఉన్న ప్రమోషన్ల కు ఆమోదముద్ర వేయాలని తదితర ప్రధాన డిమాండ్లను సత్వరమే పరిష్కరించి ఈ ఆందోళన కార్యక్రమాన్ని ఉధృతం కాకుండా చేయవలసిందిగా యాజమాన్యానికి ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షులు నీలం రాజు, డిపో కార్యదర్శి ఎం వి కే చారి, గ్యారేజ్ కార్యదర్శి ఏ సాగర్ బాబు. డిపో ముఖ్య నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి రంగ జయంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జులై 4)

మండల కేంద్రమైన పొన్నలూరులో శుక్రవారం వంగవీటి రంగ 78వ జయంతి వేడుకలు కొండపి నియోజకవర్గం నాయకుడు తాటి యల్లమంద ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా రంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో యల్లమంద మాట్లాడుతూ రంగ సామాజిక న్యాయంపై దృష్టి సారించారని, భూమిలేని వారికి భూ పంపిణీ, అణగారిన వర్గాల సంక్షేమం కోసం వాదించారని, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో రంగా కీలక వ్యక్తిగా నిలిచారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్విస్ ఫ్యాకల్టీ నిడమానూరి శ్రీనుకి డాక్టరేట్ అభినందించిన యాజమాన్యం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 4)

ఒంగోలు క్విస్ కళాశాల సీఎస్ ఈ డిపార్ట్మెంట్కి చెందిన ఫ్యాకల్టీ నిడమానూరి శ్రీను డాక్టరేట్ అందుకున్నారు. చెన్నైలోని భారత్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ నుంచి ఆయన డాక్టరేట్ పొందారు. "కస్టమర్ ఫీడ్ బ్యాక్ క్లాసిఫికేషన్ యూజింగ్ బై డైరెక్షనల్ లాంగ్ షార్ట్ టర్మ్ మెమొరి అండ్ ఫజ్జిలాజిక్" అంశంలో డాక్టర్ శివరామన్ గైడ్ షిప్లో రిసెర్చ్ చేశారు. మారుతున్న ఈ ప్రపంచంలో వినియోగదారుల సంతృప్తికర స్థాయి ఆధారంగా, వారు ఇచ్చే ఫీడ్ బ్యాక్ లను కంప్యూటర్ ఆధారిత ప్రజ్ఞను వినియోగించి వివిధ రకములైన ఆవర్తనములలో, ముఖ్యంగా విహారయాత్ర విభాగం తదితర రంగాల్లోని వ్యవస్థల్లో వినియోగించి, ఆయా రంగాలను అభివృద్ధి చేసుకునేందుకు ఈ పరిశోధన ఉపయోగపడుతుంది. ట్రిప్ అడ్వైజరీల్లో కస్టమర్లు ఇచ్చే టెక్స్ట్ ఆధారిత అభిప్రాయాలను విశ్లేషించి వారి భావోద్వేగం లేదా ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకుని ఫీడ్ బ్యాక్ ఇచ్చేందుకు కూడా సహాయపడుతుంది. తద్వారా ఆయా రాష్ట్రాల్లోని పర్యటక శాఖ టూరిస్టు ప్రదేశాల్లో సౌకర్యాలు తదితర అంశాలను మెరుగుపరుచుకుని, టూరిజంని డవలప్ చేసుకునేందుకు ఉపయోగపడుతుంది. ఈ అంశంపై జాతీయస్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో పేపర్లను పబ్లిష్ చేసి పరిశోధన చేసినందుకు శ్రీనుకి డాక్టరేట్ పట్టా అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ నిడమానూరి శ్రీనును విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీ గాయత్రి అభినందించారు. కార్యక్రమంలో క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, సీఎస్ ఈ డిపార్ట్ మెంట్ హెచ్ వోడీ డాక్టర్ బుజ్జిబాబు పాల్గొన్నారు. పీహెచ్ డీ చేసేందుకు సహకరించిన కాలేజి యాజమాన్యానికి, హెచ్ వోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా మన్యం వీరుడు జయంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, జులై 4)

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరు ఉమాదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ భారత స్వాతంత్ర చరిత్రలో ఒక మహెూజ్వలశక్తి అల్లూరి సీతారామరాజు. ఆయన జరిపిన సాయుధ పోరాట స్వతంత్ర ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యయం. సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్రం వస్తుందని నమ్మి దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట డివిజన్ వయోజన విద్య పర్యవేక్షకుడు కన్నెబోయిన వెంకటేశ్వర్లు, మండల కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, జూనియర్ అసిస్టెంట్ భారతి, కంప్యూటర్ ఆపరేటర్ మోహన్, పంచాయతీ కార్యదర్శి నాగూర్ లాలు, కోటేశ్వరరావు, టెక్నికల్ అసిస్టెంట్ భాస్కర్‌రెడ్డి, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళులు

### అల్లూరి సీతారామరాజు త్యాగమే యువతకు మార్గదర్శకం ప్రజా చైతన్యానికి నిదర్శనం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జులై 4)

స్వాతంత్ర్య సమరయోధుడు, నిస్వార్థ దేశభక్తుడు, విప్లవ వీరుడు, అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా మార్కాపురం డీఎస్పీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, పోలీస్ అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సీతారామరాజు భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుడు, మన్యం వీరుడు. ఆయన బ్రిటీష్ సామ్రాజ్యాన్ని ఢీకొట్టేందుకు పరిమిత వనరులతో సాగించిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలిచింది. మన్యం ప్రజల హక్కుల కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి, కేవలం 27 ఏళ్ల వయసులోనే ప్రాణత్యాగం చేసిన విప్లవ జ్యోతి ఆయనే అని, ఆయన దేశభక్తి, జాతీయవాద స్ఫూర్తి భారతీయుల హృదయాల్లో జ్వాలలు రేకెత్తించిందన్నారు. దేశంలో బ్రిటిష్ పాలకుల దోపిడీ, దురాగతాలు, దమనకాండలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేపట్టేందుకు అనేకమందిని ప్రేరేపించిందని గుర్తుచేశారు. బ్రిటిష్ పాలకుల అక్రమాలపై తిరుగుబాటుకు అనేక మందికి స్ఫూర్తిగా నిలిచారు. ఈ జయంతి సందర్భంగా ఆ మహావీరుడిని మనమందరం ఒక్కసారైనా స్మరించుకుందాం. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) నాగేశ్వర రావు, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల కృషితో

# ప్రైమరీ మోడల్ స్కూల్‌గా ఏపి పాఠశాల

### మండల విద్యాశాఖ అధికారి రంగయ్య







(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, జులై 4)

మండల కేంద్రమైన మద్దిపూడి ఏపి పాఠశాలలో గతంలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల కృషి వల్లనే ప్రైమరీ మోడల్ స్కూల్‌గా ఏపి పాఠశాలను మార్చడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి ఇ వి రంగయ్య అన్నారు. శుక్రవారం ఏపి పాఠశాలలో జరిగిన బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల సన్మాన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థిని విద్యార్థుల రోల్‌ను క్రమశిక్షణగా సరైన పద్ధతిలో పెంచుకోవడం కారణంగా పాఠశాలలో 80 మందికి పైగా పిల్లలు ఉండడంతో ప్రైమరీ మోడల్ స్కూల్‌గా మార్చడం జరిగిందన్నారు, ప్రభుత్వ లెక్కల ప్రకారం 60 మందికి పైగా పిల్లలు ఉన్న ప్రతి పాఠశాలలను ప్రైమర్ మోడల్ స్కూల్ గా ప్రభుత్వం మార్చిందని అందుకు మా వంతు కృషిగా మేము చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ2 గాలేటి శ్రీనివాసులు మాట్లాడుతూ చిన్ననాటి నుండే విద్య పై శ్రద్ధ వహిస్తే పెద్దయ్యాక మంచి భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులకు బోధించారు. సొంత పిల్లలగా విద్యార్థులను చూసుకుంటే తల్లిదండ్రులు కూడా శ్రద్ధగా పాఠశాలకు పిల్లలను పంపిస్తారని అన్నారు. అనంతరం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయునులను, ఎంఈఓలు రంగయ్య, శ్రీనివాసులను కూడా శాలువాలతో ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యా కమిటీ చైర్మన్, విద్యా కమిటీ మెంబర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు వయోలా, సత్యవతి,కోటేశ్వరమ్మ, విద్యార్థిని, విద్యార్థులకు నోట్ పుస్తకాలు పెన్నులు పెన్సిళ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయ దుర్గ, ఉపాధ్యాయినులు లీలావతి, నందివర్ధిని, ఉషారాణి, అనూష, విద్య కమిటీ చైర్మన్ గురిజాల సురేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గురిజాల పోలయ్య, శాంతి ఆంధ్ర పత్రిక ఎడిటర్ గురిజాల బాబురావు, కొండ్రు హానోక్, కొండ్రు జాన్,కొండ్రు రూబేను, గండి రత్తయ్య, గురిజాల పెద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మహా మహిమాన్వితం సుందరకాండ పారాయణం

## శ్రీవారికి మేల్ చాట్ వస్త్రాల సమర్పణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 4)

వాల్మీకి మహర్షి రచించిన రామాయణంలోని ఏడు కాండలలో సుందరకాండకు ఆధ్యాత్మిక జగత్తులో విశేష స్థానం ఉందని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు ములుకుట్ల సుబ్రహ్మణ్య శర్మ పేర్కొన్నారు. అభయాంజనేయ స్వామి వారి ఆగమన ఆరాధనోత్సవాలలో భాగంగా శుక్రవారం కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పరిపాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో ఏర్పాటైన సుందరకాండ పారాయణ కార్యక్రమంలో సుబ్రహ్మణ్య శర్మ పాల్గొని సుందరకాండ విశిష్టత గురించి ప్రసంగించారు. సుందరకాండ పఠన శ్రవణ పారాయణం వల్ల సీతారాముల అనుగ్రహంతోపాటు ఆంజనేయ స్వామి అనుగ్రహం కూడా భక్తులకు కలుగుతుందని వివరించారు, సుబ్రహ్మణ్య శర్మ ప్రవచనానికి భక్తులు సంతోష తరంగి తులయ్యారు. శ్రీ గిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సీ వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారి ఆధ్యాత్మిక ఉపన్యాసకులు ములుకుట్ల సుబ్రహ్మణ్య శర్మను ఘనంగా సత్కరించారు.

### శ్రీవారికి మేల్ చాట్ వస్త్రాలు సమర్పణ

ఒంగోలుకు చెందిన పేర్న మిట్ట వెంకట సాయి సుస్మిత్ శుక్రవారం శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి మేల్ చాట్ వస్త్రాలను సమర్పించారు, శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సీ వి రామకృష్ణారావు, సాయి సుస్మిత్ తో పాటు కుటుంబ సభ్యులను అభినందించారు. శ్రీగిరి దేవస్థానం అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనం అందజేసారు.





## మెగా పేరెంట్స్ సమావేశాన్ని

# విజయవంతం చేయాలి

(షణ్ముఖ వెలుగు, కంభం, జులై 4)

ఈ నెల 10న నిర్వహించనున్న మెగా పేరెంట్స్ సమావేశాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించి, విజయవంతం చేయాలని ఎంఈవో-అబ్దుల్ సత్తార్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా, పాఠశాలల సమగ్ర అభివృద్ధి,అకడమిక్ అంశాలపై సూచనలు చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు,బంగారు బాల్యం, విద్యాశక్తి, తల్లికి వందనం, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర,డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం,ఎన్రోల్మెంట్ డ్రైవ్,పాఠశాలల వసతులు, సౌకర్యాలు తదితర అంశాలపై ప్రధానోపాధ్యాయులతో చర్చించారు. మోడల్ ప్రైమరీ స్కూల్స్ విద్యార్థుల సంఖ్యను పెంపొందించేలా కృషి చేయాలని,మండలంలో డ్రాప్‌ఔట్ శాతాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు. ప్రైవేటు యాజమాన్య పాఠశాలలు విద్యార్థులందరిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, పాఠశాలల నిర్వహణలో అందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మొయినుద్దీన్, గని వెంకటేశ్వర్లు, కేశవరావు, వల్లభరావు, పులి నాగమణి, సిఆర్పీలు, ప్రధానోపాధ్యాయులు, ఎంఈవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





# 27వ డివిజన్‌లో ఇంటింటికి టీడీపీ కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 4)

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఆదేశాల మేరకు 27 డివిజన్ లోని సీతారాంపురం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం,182 బూతు పరిధిలో చేయడం జరిగింది. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు వస్తున్నాయా లేదా అని ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పప్పు శ్రీనివాసరావు, బూతు ఇన్చార్జి వెంకటేష్, వార్డు అబ్జర్వర్ రత్న కుమారి, కుర్రా అయ్యప్ప, కేఎస్ సభ్యులు కే. సాయి, ఎం నవీన్, ఎం శివ, తెలుగుదేశం పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# నేటి యువత అల్లూరి సీతారామరాజును ఆదర్శంగా తీసుకోవాలి

### డాక్టర్ డి ప్రసూన రాణి





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జులై 4)

భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో అల్లూరి సీతారామరాజు పాత్ర చిరస్మరణీయమైనదని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రసూన రాణి అన్నారు. వ్యవసాయ కళాశాలలో జరిగిన అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ తన చిన్ననాటనే స్వాతంత్ర్య విపాసను పెంపొందించుకొని యువతరం ప్రతినిధిగా సాయుధ పోరాటం ద్వారా మాత్రమే స్వాతంత్రం సిద్ధిస్తుందని భావించి ప్రాణాలకు తెగించి బ్రిటిష్ వారిని ఎదుర్కొన్న సాహస వీరుడని తెలిపారు. అపారమైన దేశభక్తితో నాటి తరం యువతరకు ఆదర్శప్రాయుడైనాడని, అక్షర జ్ఞానం లేని గిరిజనులలో ఆలోచనలను రేకెత్తించి వారిలో చైతన్యం పాదుకొల్పిన మహనీయుడని కొనియాడారు. యువత ఆయన ధైర్య సాహసాలను ఆదర్శంగా తీసుకొని జాతి మనుగడకు కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు.

# మార్కాపురంలో డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ పర్యటన దృశ్యమాలిక

























On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## ఎమ్మెల్యే ఇంటూరి జన్మదిన సందర్భంగా పూజలు చేసిన జనసేన జిల్లా కార్యక్రమాల కార్యదర్శి కొణిదెన శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 4)

ఉమ్మడి ప్రకాశం జిల్లా కందుకూరు నియోజకవర్గం లింగ సముద్రం మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయంలో కూటమి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు జన్మదిన సందర్భంగా జనసేన జిల్లా కార్యక్రమాల కార్యదర్శి కొణిదెన శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు తన సందేశాన్ని ఇస్తూ పవన్ కల్యాణ్ ఆశయాలు లక్ష్యాలు కొనసాగేలా కూటమి ఎమ్మెల్యే గౌరవించే క్రమంలో ఇంటూరి నాగేశ్వరరావు జన్మదిన సందర్భంగా స్థానిక అయ్యప్పస్వామి ఆలయంలో ఆయన పేరు మీద అర్చన చేయించారు. ఆయన నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉంటేనే మన కందుకూరు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందు తుందని భావించి ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు అడపా శ్రీను, మద్దిశెట్టి మధు, ఉన్నం వెంకటేశ్వర్లు, తదితర, జనసేన శ్రేణులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల పదోన్నతులు అనుమతి ఇవ్వాలి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 4)

రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తేదీ 4న డిపో గేటు దగ్గర ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఏ దివాకర్ అధ్యక్షతన తొలి రోజు ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉద్యోగులకు సంబంధించిన పదోన్నతులు ప్రభుత్వం వెంటనే అనుమతి ఇవ్వాలని ఎస్ బిటి, ఎస్ఆర్బియస్ బకాయిలను వడ్డీతో వెంటనే చెల్లించాలని, 11వ పిఆర్సి 24 నెలల బకాయిలు వెంటనే చెల్లించాలని పెండింగ్ ఉన్న డిఏలను వెంటనే ప్రకటించాలన్నారు. 12వ పిఆర్సి కమిటీని నియమించి ఐఆర్‌ని వెంటనే ప్రకటించాలని, 1/2019 సర్క్యులర్ అమలు చేయుటకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలన్నారు. ఎలక్ట్రికల్ బస్సులు ఆర్టీసీ సిబ్బందితోనే నడపాలని సంస్థను ప్రైవేటుపరం చేయడానికి వీలు లేకుండా తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని అన్నారు. రాష్ట్ర కమిటీ మెంబర్ కొండలరావు, జోనల్ నాయకులు బెజవాడ రవి, రీజియనల్ సెక్రటరీ పిడుగు వెంకటేశ్వర్లు, రీజినల్ కమిటీ నెంబర్ పిఏఎన్ రెడ్డి, కాలేబు, ఏడిసి కెవి రావు, డిపో సెక్రటరీ పి ఓబులేష్, అసిస్టెంట్ సెక్రటరీ ఎస్కె భాష, ట్రెజరర్ ఎస్ కే జిలాని, డిపోలోని డ్రైవర్స్ అండ్ కండక్టర్స్ మహిళా ఉద్యోగులు, గ్యారేజీ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## 43వ డివిజన్‌లో సుపరిపాలనలో తొలి అడుగు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 4)

ఒంగోలు నగరంలోని 43వ డివిజన్‌లోని శ్రీరాంకాలనీ, సంగం కాలనీ వద్ద నుంచి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో శుక్రవారం సాయంత్రం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు, ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో ఇచ్చిన పథకాలాన్ని వస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకుంటున్నారు. ఏదైనా సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు బండారు మదన్, డివిజన్ నాయకులు వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బాలినేనికి బ్రహ్మరథం పట్టిన మార్కాపురం అభిమానులు జనసేన పార్టీ కార్యాలయంలో అల్పాహారం

### మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ గుంటక నివాసంలో విందు







(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జులై 4)

మాజీ మంత్రి, జనసేన రాష్ట్ర నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డికి మార్కాపురం అభిమానులు బ్రహ్మరథం పట్టారు. జల జీవన్ మిషన కార్యక్రమంలో భాగంగా రూ.1290 కోట్ల స్కీమ్‌కు శంకుస్థాపన చేసేందుకు ముఖ్య అతిథిగా కొణిదెన పవన్ కళ్యాణ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు బాలినేని శ్రీనివాసరెడ్డి పట్టణంలోని సెవన్ హిల్స్ హెూటల్‌లో కాసేపు సేద తీరారు. అనంతరం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అల్పాహారాన్ని స్వీకరించారు. అనంతరం జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెన పవన్ కళ్యాణ్ హాజరైన కార్యక్రమంలో హెలిప్యాడ్ వద్ద ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొన్నారు. తదనంతరం మార్కాపురం మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ గుంటక సుబ్బారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున ఆయన అభిమానులు, టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహిళలు ఆయనకు హారతులు పట్టారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా జనసేన నాయకులు చిత్తమూరు ప్రవీణ్ కుమార్‌రెడ్డి, టిడిపి మార్కాపురం నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌ఛార్జి కందుల రామిరెడ్డి, బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివి కృష్ణారావు, జనసేన మహిళా రాష్ట్ర నాయకురాలు రాయపాటి అరుణ, మాజీ డిఆర్‌యుసిసి మెంబర్ ఎం ఎన్ రెడ్డి, కౌన్సిలర్‌లు నాలి కొండయ్య, కశెట్టి నగేష్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ మీరావలి, వైస్ ఛైర్మన్ షేక్షావలి, అన్వర్, బాలకృష్ణ, అంకయ్య, గుంటక శంకర్‌రెడ్డి, గొలమారి శ్రీనివాసరెడ్డి, ఇంటూరి శ్రీనివాసరెడ్డి, మాజీ కౌన్సిలర్లు, ఇతర నాయకులు పాల్గొన్నారు.







## తంగిరాలపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

### నూకసాని బాలాజీ, ఎరిక్షన్ బాబు, నాదెండ్ల బ్రహ్మం

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జులై 4)

మండలంలోని తంగిరాలపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ ఛైర్మన్, పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు నూకసాని బాలాజీ, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మం చౌదరి పాల్గొన్నారు. సుపరిపాలనలో భాగంగా ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధి దిశగా రాష్ట్రం ప్రయాణిస్తుందన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండల టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.










## వైభవంగా ముగిసిన వారాహీ నవరాత్రుల వేడుకలు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 4)

కనిగిరి కేటీఆర్ టెక్నో స్కూల్ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం లో గత తొమ్మిది రోజులుగా జరుగుతున్న వారాహీ అమ్మవారి నవరాత్రుల వేడుకలు శుక్రవారం పూర్ణాహుతి కార్యక్రమంతో ముగిసాయి. శ్రీ చండీ యాగ సహిత వారాహీ నవరాత్రులు, పూర్ణాహుతి కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. వేద పండితులు రావినూతల రమేష్ శర్మ బ్రహ్మంత్వమున వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షులు కుందురు తిరుపతి రెడ్డి, ఆర్యవైశ్య సత్రాల సముదాయం జాతీయ ఛైర్మన్ దేవకి వెంకటేశ్వర్లు, శ్రీ సద్గురు సాయి సేవాసమితి అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, దేవస్థానం కమిటీ కార్యదర్శి కొప్పరపు సత్యాలు, కోశాధికారి ఉప్పాల నరశింహరావు, వాగిచెర్ల వెంకటేశ్వర్లు,గొంట్ల మల్లికార్జున, సింగరాజు మాలకొండేశ్వరరావు, మారెళ్ళ ఉమాకాంత్, కంబాలదిన్నె శ్రీ నివాసులు, రఘురామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## జల జీవన్ మిషన్ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం

### మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జులై 4)

మార్కాపురం జల జీవన్ మిషన్ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ఏపీ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, లక్ష్మి ప్రసన్న వెంకటేశ్వర, మాధవ స్వామి దేవస్థానం ఛైర్మన్ డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు కలిసి దేవస్థానానికి సంబంధించిన సమస్యలు (భూముల విషయం, ఆర్కియాలాజికల్ డిపార్టుమెంటు సమస్యలు) మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి చర్చించారు. అనంతరం ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుమల అశోకరెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిశారు

# జల జీవన్ మిషన్ పనులు త్వరగా పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సారిస్తా



డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
వెలిగొండ ప్రాజెక్టు పూర్తయితే జిల్లా సస్యశ్యామలం
జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
పశ్చిమ ప్రకాశం ప్రజల దాహార్తి తీర్చడమే లక్ష్యం
రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోలా
రూ.60 వేల కోట్లు కేటాయిస్తే
రూ.2 వేల కోట్లు ఖర్చు చేసిన గత ప్రభుత్వం
ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి
పశ్చిమ ప్రాంత అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు
మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి










**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 4)**

ప్రకాశం జిల్లాలో జల జీవన్ మిషన్ పనులు పూర్తయ్యేలా తాను ప్రత్యేక దృష్టి సారిస్తానని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చెప్పారు. సంవృద్ధిగా నీరు వుండి, వలసలు లేని ప్రకాశం జిల్లాను తాను కోరుకుంటున్నట్లు చెప్పారు. రూ.1290 కోట్లతో ఈ పథకం కింద చేపట్టే పనులకు శుక్రవారం మార్కాపురంలో ఆయన జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఇదే కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి ఉప ముఖ్యమంత్రి నివాళి అర్పించారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ గుంటూరు, కర్నూలు, నెల్లూరు మూడు జిల్లాల్లోని వెనుకబడిన ప్రాంతాలను సమకూర్చి దశాబ్దాల క్రితం ప్రకాశం జిల్లాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రకాశం జిల్లాలో అన్నీ ప్రాంతాలు నాటి నుండి నేటి వరకు వెనుకబడిన ప్రాంతాలని, అలాగే దాహార్తికి ఎదురుచూస్తున్న ప్రాంతాలని అన్నారు. జిల్లాలోని దొనకొండ ప్రాంతంలో లక్షలాది ఎకరాలు ఖాళీగా ఉన్నాయని, ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ఈ జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని రాష్ట్ర విభజన సమయంలో చెప్పడం జరిగిదన్నారు. ఈ ప్రాంతంలోని వెలుగొండ ప్రాజెక్టు పూర్తీ అయితే ఈ జిల్లాలోని అన్నీ ప్రాంతాల్లో ప్రాజెక్టు ద్వారా సస్యశ్యామలమౌతుందని మంత్రి తెలిపారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి అయితే ప్రకాశం జిల్లాతో పాటు ప్రక్కన నెల్లూరు జిల్లాలోని ఉదయగిరి, ఆత్మకూరు ప్రాంతాలకు కుడా సాగునీరు, త్రాగు నీరు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనతో వెలుగొండ ప్రాజెక్టు ప్రాధాన్యతను గుర్తించడం జరిగిందన్నారు. జల్ జీవన్ మిషన్ కింద కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు కేటాయిస్తే, గత ప్రభుత్వం కేవలం రెండు వేల కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేయడం జరిగిందన్నారు. నేడు ప్రకాశం జిల్లాలలో 578 పశ్చిమ ప్రాంత ఆవాసాలకు రక్షితనీటి సరఫరా చేయుటకు రూ.1290 కోట్ల అంచనా వ్యయంతో జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా చేపట్టనున్న ఈ ప్రాజెక్టు శంఖుస్థాపనకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రావడం ఎంతో సంతోషదాయకమన్నారు. రానున్న రోజుల్లో ప్రకాశం జిల్లాను అన్నీ రంగాల్లో అభివృద్ధి చేయడానికి ఈ ప్రభుత్వం అన్ని రకాలుగా పనిచేస్తున్నదన్నారు. రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరంజనేయ స్వామి మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశం ప్రజల దాహార్తిని తీర్చేందుకు 2018కి ముందే నాటి ఎన్డీఏ ప్రభుత్వం ఈ త్రాగునీటి సరఫరా ప్రాజెక్టుకు రూ. 650 కోట్లు కేటాయించిందని, 2019 లో మళ్లీ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఉంటే ఈపాటికి ప్రాజెక్టు పూర్తయ్యేదన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నేడు ఈ ప్రాజెక్టు వ్యయం నేడు రూ.1290 కోట్లకు పెరిగిందన్నారు. ఏడాదిలోనే ప్రకాశం జిల్లాలో రూ.165 కోట్లతో సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువలు నిర్మాణం చేశామన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రజల చేతిలోకి సేవలందిస్తున్నామని, ఇచ్చిన మాటకు ప్రకారం ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తున్నామన్నారు. అవినీతి రహిత పాలనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంద=ని మంత్రి అన్నారు. ఈ ప్రాజెక్టు ఫేజ్ 2 కింద తూర్పు ప్రకాశం ప్రాంతానికి కూడా త్రాగునీరు అందించాలని ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కోరారు. ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్లలో కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి జలజీవన్ మిషన్ పథకం కింద రూ.60 వేల కోట్లను కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.2వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. ఈ నేపథ్యంలో ఈ పథకాన్ని మరో రెండేళ్ల పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పొడిగించేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా ప్రధానమంత్రి తోనూ, కేంద్ర జల వనరుల శాఖ మంత్రితోనూ మాట్లాడి ఆ మేరకు సఫలీకృతులైనట్లు చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం నిధులు కేటాయించి అమలు చేసే ఈ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లలో రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. ఈ క్రమంలో ప్రకాశం జిల్లాలో ఈ ప్రాజెక్టు కింద పనులు చేపట్టేందుకు ఉపముఖ్యమంత్రి వచ్చి శంకుస్థాపన చేయటం సంతోషకరమన్నారు. ప్రకాశం జిల్లాలో రెండో విడతను కూడా ఈ పథకం కింద చేపట్టేలా ఉప ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నట్లు మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో వెనుకబడిన ప్రకాశం జిల్లాపై, ప్రధానంగా పశ్చిమ ప్రాంతం పై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తుండడంతో పాటు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధిపైనా దృష్టి సారించినట్లు చెప్పారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే ఇప్పటికే పెన్షన్ల పెంపు, ఎంత మంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అమలు చేయడమే దీనికి నిదర్శనమని అన్నారు. తాజాగా రూ.1290 కోట్లతో పశ్చిమ ప్రాంతంలో తాగునీటి సరఫరాకు అవసరమైన పనులకు శంకుస్థాపన చేయటం కూడా ఈ ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యాన్ని తెలియజేస్తున్నట్లు చప్పారు. జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధికంగా నీటి ఎద్దడి కలిగిన జిల్లాల్లో ప్రకాశం జిల్లా ఒకటని, ముఖ్యంగా మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, ఎర్రగొండపాలెం ప్రాంతాలలో తీవ్రమైన త్రాగు నీటి కొరత ఉందని, ఈ త్రాగునీటి సమస్యలకు స్వల్పకాలిక పరిష్కారంగా గత రెండు దశాబ్దాలుగా త్రాగునీటిని ట్యాంకర్ల ద్వారా దాదాపు 70 శాతం ఆవాసాలకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ప్రకాశం జిల్లాలో ఉన్న ఈ తీవ్ర త్రాగునీటి ఎద్దడి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని స్థిరమైన నీటి వనరులైన వెలిగొండ, రామతీర్థం, గుండ్లకమ్మ జలాశయాల నుండి శుద్ధిచేసిన త్రాగునీటిని సరఫరా చేయడానికి నిర్దేశిస్తూ ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగింది. ఇందులో భాగంగా వెలిగొండ జలాశయం నీటిని పెద్ద మొత్తంలో శుద్ధిచేసి జిల్లాలోని 7 నియోజక వర్గాలలో 1386 ఆవాసములకు ఇంటింటికి కుళాయిల ద్వారా సరఫరా చేయడం కొరకు ప్రతిపాదించిందన్నారు. మొదటి దశలో భాగంగా రూ 1290.00 కోట్ల అంచనా వ్యయంతో ప్రకాశం జిల్లాలలో 578 పశ్చిమ ప్రాంత ఆవాసాలకు రక్షితనీటి సరఫరా జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా మంజూరు చేయడం జరిగిందన్నారు. నల్లమల సాగర్ (పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్) జలాశయం నుండి కృష్ణా నది నీటిని రాపిడ్ సాండ్ ఫిల్టర్లచే శుద్ధి చేసి పైప్ లైన్ల ఏర్పాటుచేసి ఇంటింటికీ కుళాయిల ద్వారా త్రాగు నీరు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకం ద్వారా ఉమ్మడి ప్రకాశం జిల్లాలలోని గిద్దలూరు, యర్రగొండపాలెం, మార్కాపురం, కనిగిరి, దర్శి, కొండేపి మరియు కందుకూరు శాసన సభ నియోజక వర్గాల ప్రజలకు సగటున ప్రతి వ్యక్తికి రోజుకి 55 లీటర్ల సురక్షిత త్రాగు నీరు సరఫరా చేయడం జరుగుతుంది. పథకం నిర్మాణం పూర్తి చేసిన తరువాత 12 సంవత్సరాలు వరకు నిర్వహణ బాధ్యతలు నిర్మాణ ఏజెన్సీ నిర్వహించెదరని తెలిపారు. ఈ పద్ధకంలో భాగంగా ఇప్పటికే ఉన్న 77,663 కుళాయిలతో పాటు కొత్తగా 59,603 కుళాయిలను ఏర్పాటుచేసి దాదాపు 1,37,266 ఇళ్ల కు మంచి నీటి ని సరఫరా చేయడం జరుగుతుంది. ఈ పథకం ద్వారా 6.73 లక్షల మంది ప్రజలకు నీటి సమస్య తీరనున్నదని తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 140 ఎంఎల్‌డి రాపిడ్ సాండ్ ఫిల్టర్లను గొట్టిపడియ వద్ద నిర్మాణం చేస్తున్నారు. 31 మంచి నీటి సరఫరా క్రమబద్ధించే మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకల నిర్మాణం చేయబోతున్నారు. అదే విధంగా మరో 334 మంచి నీటి ఓవర్ హెడ్ ట్యాంకులను గ్రామాల్లో నిర్మాణం చేయబోతున్నారు. దాదాపు 4866 కి. మీ పొడవు మంచి నీటి పైపు లైన్లు నిర్మాణం చేయనున్నారు. వచ్చే 24 నెలల్లో ఈ ప్రాజెక్టు పూర్తి చేసి జారికి అంకితం చేయనున్నారని వివరించారు. జిల్లా వ్యాప్తంగా జలజీవన్ మిషంలో భాగంగా ఇప్పటివరకు 1546 పనులను రూ. 1601 కోట్ల వ్యయంతో గుర్తించి, 1086 పనులు పూర్తి చేసుకోవడం జరిగింది. మిగిలిన 460 పనులు వివిధ దశలలో ఉన్నాయి. వీటి ద్వారా మొత్తం 4,27,056 గృహాలకు ఇంటింటికి కుళాయి ద్వారా నీటిని పంపిణీ చేయనున్నారని ఇన్‌చార్జి కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు, కనిగిరి, గిద్దలూరు, ఎస్ఎన్ పాడు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్‌రావు, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, బి ఎన్ విజయకుమార్, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాసరెడ్డి, ఏపీ లైవ్ స్టాక్ డెవలప్ మెంట్ ఏజెన్సీ చైర్మన్ షేక్ రియాజ్, ఎపి మాల వెల్ఫేర్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ విజయకుమార్, పంచాయతి రాజ్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శశి భూషణ్, ఆ శాఖ కమిషనర్ కృష్ణ తేజ, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పెద్ద ఎత్తున ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

